మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 23 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## ఘనంగా హోలీ సంబురాలు

- సీఎం ఇంట హోలీ సంబురాలు
- మనువడితో సెలబ్రేట్ చేసుకున్న రేవంత్ రెడ్డి
- వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు



**హైదరాబాద్, మార్చి 25 (ప్రజా మంటలు):** తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత,

మిగతా 2లో..

## నిజామాబాద్ ఎం పి టిక్కట్టు కొత్తవారికేనా?

- జీవన్ రెడ్డికి ఎంపీ టికెట్ లేదా మంత్రి పదవి?
- ఇప్పటికే నలుగురు రెడ్డీలకు టికెట్లు
- సామాజిక సమీకరణాలే జీవన్ రెడ్డి టికెట్ కు అడ్డంకి



**2019 మార్చిలో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన టి. జీవన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ గొంతుకగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడు. కాంగ్రెస్ కష్టకాలంలో బీఆర్ఎస్, బీజేపీ లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఒక దశలో కాంగ్రెస్ అధిష్టానం టి. జీవన్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడిగా దాదాపుగా ప్రకటించే దశలో వాయిదా వేసి అనూహ్య పరిణామాలలో ఏ. రేవంత్ రెడ్డిని నియమించారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాలలో ఓడిపోవడంతో ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టే అవకాశం కోల్పోయారు జీవన్ రెడ్డి.**

**హైదరాబాద్ మార్చ్ 25 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో కరీంనగర్ లోక్ సభ స్థానంలో కేసీఆర్ పై పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిన టి. జీవన్ రెడ్డికి ఉత్తర తెలంగాణతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉన్న విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది. రైతులు, నిరుద్యోగులు, గల్ఫ్ కార్మికుల సమస్యలపై ఇతర అన్ని అంశాలపై మంచి పట్టు ఉన్న జీవన్ రెడ్డికి పెద్ద ఎత్తున అభిమానులున్నారు.

నిజామాబాద్, కరీంనగర్ లలో ఏదో ఒక స్థానం నుంచి జీవన్ రెడ్డిని బరిలోకి దించాలని ఏఐసీసీ భావించింది. చివరికి నిజామాబాద్ నుంచి పోటీ చేయించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు రెండు లిస్టులలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్టానం నిజామాబాద్ ను ఎందుకు పెండింగ్ లో ఉంచారో సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రకటిస్తారని అనుకున్న స్థాయి నుంచి ఎంపీ టికెట్ కూడా దక్కని పరిస్థితికి నెట్టివేయడం జీవన్ రెడ్డి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**మూడు బీజేపీ సిట్టింగ్ సీట్లలో పెండింగ్ లో కాంగ్రెస్ టికెట్లు** ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాల్లో ప్రస్తుతం బీజేపీ ఎంపీలు ఉన్నారు. సరిగ్గా ఈ మూడు

మిగతా 2లో..

## ఫోన్లు ట్యాప్ నేరాన్ని అంగీకరించిన నిందితులు

- ప్రణీత్‌రావుతో కలిసి ఆధారాలు ధ్వంసం చేశాం
- ఒప్పుకున్న భుజంగరావు, తిరుపతన్న
- వారి సమాచారం మేరకు నాగోలు మూసీ వంతెన కింద హార్డ్‌డిస్క్‌ల స్వాధీనం
- ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావు కస్టడీ కోరనున్న పోలీసులు
- కేసులో రోజుకో కీలక విషయం వెలుగులోకి..
- అమెరికా పారిపోయిన అసలు సూత్రధారి ప్రభాకర్‌రావు
- తిరిగి దేశానికి రాకపై పోలీసు ఉన్నతాధికారిలో ఫోన్లో సంప్రదింపులు!



**హైదరాబాద్, మార్చి 25 (ప్రజా మంటలు):** ప్రైవేటు వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు మంగళవారం కస్టడీ పిటిషన్ వేయనున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నతో పాటు, ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావును కస్టడీకి కోరనున్నారు.ఆ ముగ్గుర్నీ కలిపి విచారించాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రణీత్‌రావుతో కలిసి ఆధారాలు ధ్వంసం చేశామని వారు అంగీకరించినట్లు సమాచారం. వారిచ్చిన సమాచారం మేరకు నాగోలు మూసీ వంతెన కింద హార్డ్‌డిస్క్‌ల

మిగతా 2లో..

### ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ కీలక నేత

- ఆరా తీస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 25 (ప్రజా మంటలు):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఈ వ్యవహారం వెనుక బీఆర్ఎస్ కీలక నేత ఒకరు ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇక అదనపు ఎస్పీలు



## కాంగ్రెస్ ఆరో జాబితా..

- అమేఠీ, రాయ్‌బరేలీపై వీడని సస్పెన్స్

**దిల్లీ మార్చి 25 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ ఆరో విడత అభ్యర్థుల జాబితాను సోమవారం విడుదల చేసింది.రాజస్థాన్‌లోని నాలుగు, తమిళనాడులోని ఒక స్థానానికి అభ్యర్థులను ఖరారు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పోటీ చేస్తున్న కోటా స్థానంలో భాజపా మాజీ నేత ప్రహ్లాద్ గుంజాల్‌ను బరిలోకి దించింది. రాజస్థాన్ మాజీ సీఎం వసుంధరా రాజేకు అత్యంత సన్నిహితుడైన ప్రహ్లాద్ గత వారమే కాంగ్రెస్‌లో చేరారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి రామచంద్ర చౌధరీ, రాజసమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి దామోదర్ గుర్జార్‌ను నిలబెట్టింది. తమిళనాడులోని తిరునెల్వేలి స్థానంలో ప్రముఖ అడ్వొకేట్ సి.రాబర్ట్ బ్రూస్‌ను పోటీకి దింపింది. తాజా జాబితాతో కలిపి కాంగ్రెస్ ఇప్పటివరకు 190 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.తాజా జాబితాలో అమేఠీ, రాయ్‌బరేలీ పేర్లు లేకపోవడంతో ఇక్కడ గాంధీ కుటుంబసభ్యుల పోటీ ఉంటుందా, లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. అమేఠీ నుంచి రాహుల్‌గాంధీ పోటీ చేయకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ

మిగతా 2లో..

## మైనర్ బాలికను మోసం చేసిన యువకులపై కేసు నమోదు

### ఇద్దరు నిందితులతో సహా మైనర్ బాలుని అరెస్ట్



**జగిత్యాల మార్చ్ 26 (ప్రజా మంటలు)** ప్రేమ, పెళ్లి పేర మైనర్ బాలికను లోబర్చుకొని, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసను చేసిన ఇద్దరు యువకులపి వివిధ నేరాలకింద కేసు నమోదు చేసినట్లు జగిత్యాల పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ పీఎస్‌లో కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. బాధితురాలు మైనర్ బాలిక 10వ తరగతితో తన చదువును నిలిపివేసి, వారి ఇంట్లోనే ఉండిపోయిందని, 2018-19 సంవత్సరంలో ప్రేమ్ అనే వ్యక్తితో ఆమెకు స్నేహం ఏర్పడగా, ప్రేమ్ వారి స్నేహాన్ని దుర్వినియోగం చేసుకుని, ప్రేమ సాకుతో బలవంతంగా లోబర్చుకొని, ఆమెను గంజాయికి బానిశాను చేసినట్లు పోలీసులు తెలిపారు. కొన్ని రోజులకు మోజు తీర్చుకొని ఆమెను వదిలేయగా, గంజాయికి అలవాటుపడిన బాడితురాలు మరో వ్యక్తిత్వ పరిచయం పెనహకుకొని అదే తప్పుడు దారిలో వెళ్ళిందని, మరికొంత కాలానికి మరో మైనర్ బాలునితో సంబందాలు పెట్టుకొందని, ఆమె ప్రవర్తనలో మార్పును గమనించిన తల్లిదండ్రులు ఆమెను నిలదీయడంతో ఆమె అసలు విషయం తల్లి దండ్రులకు తెలపడంతో, వారు ఆమెను మాదకద్రవ్యాల పోలీసులు తెలిపారు. ఆమె మత్తుకు బానిసైందని, ఆమె మానసిక ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని, ఆమెను మత్తుపదార్థాల, వ్యసనాల విముక్తి కేంద్రంలో చికిత్స కోసం చేర్పించారు. అక్కడి నుంచి ఆమెను ప్రభుత్వ సురక్షిత గృహంలోకి మార్చారు. విచారణలో, తల్లిదండ్రులు, సిడబ్ల్యుసి అధికారులు, మత్తుపదార్థాల, వ్యసనాల విముక్తి కేంద్రం అధికారుల వాంగ్మూలాల ప్రకారం,నిందితులు ఆమెను మత్తులో బలవంతం చేసి, వివిధ ప్రదేశాలలో వేర్వేరు సమయాల్లో లైంగికంగా వేధించినట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు.

నిందితులు ఆరెల్లి ప్రేమ కుమార్,సారపాక వెంకటేశ్ లతో పాటు చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న(సీసీఎల్) బాలున్ని, పట్టుకొని వారి నుండి కొంత ఎండు గంజాయిని కూడ స్వాధీనం చేసుకొని, కోర్టులో ప్రవేశ పెట్టగా, ఇద్దరినీ జ్యుడీషియల్ రిమాండ్ కు, ఒకరిని వారిని బాల నెరస్తుల కేంద్రానికి పంపినట్లు పోలీసులు తెలిపారు.

## వైద్యారోగ్యశాఖలో పెండింగ్ పోస్టులు


- భర్తీ కోసం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్ మార్చ్ 25 (ప్రజా మంటలు ప్రత్యేక ప్రతినిధి)** వైద్యారోగ్యశాఖలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోస్టుల భర్తీ కోసం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఇన్‌ఛార్జ్ డీఎంఈగా వాణీదేవి నియామకంపై స్పందించిన హైకోర్టు పూర్తిస్థాయి డీఎంఈని నియమించాలని ఆదేశించింది. దీంతో త్వరలోనే డీఎంఈ సహా డీపీఏ, డీసీహెచ్, కమిషనర్, టీవీవీపీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి వైద్యారోగ్యశాఖలో పలు కీలక పోస్టులను భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జ్‌లతోనే ప్రభుత్వం నెట్టుకువస్తోంది. డీఎంఈ కేటగిరీలో డా. రమేశ్‌రెడ్డిని అప్పటి ప్రభుత్వం నియమించగా పలువురు హైకోర్టును

మిగతా 2లో..

## ప్రజా నాడి




## వైభవంగా ఉగ్ర నరసింహ డోలోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి మార్చ్ 25 (ప్రజా మంటలు) :** ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ, వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా సోమ వారం సాయంత్రం శ్రీ ఉగ్ర నారసింహుని తెప్పోత్సవ, డోలోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం క్షేత్ర సనాతన సాంప్రదాయ పద్ధతిలో ఉగ్రనారసింహ స్వామి ప్రధానాలయం నుండి వేదమంత్రోచ్చాటనల, మంగళ వాద్యాలతో, భక్తజనం తోడు రాగా స్వామి ఉత్సవ మూర్తులను జయజయ ధ్వానాలతో ఊరేగించి, బ్రహ్మ పుష్కరిణి లోనికి కోనేరు ఉత్తర ద్వారం గుండా వేంచేపు చేయగా, అప్పటికే కోనేటిలో సోపానాలపై ఆసీనులై వేచియున్న భక్తజనం తమ ఇష్ట దైవాన్ని ఘనంగా స్వాగతించారు. అజ్ఞాత భక్తునిచే ప్రత్యేక నూతన నిర్మిత, బహూకృత హంస రూపు బల్లకట్టుపై స్వామిని ఆసీనులజేసి కోనేటి నీటిపై అయిదు ప్రదక్షిణలు నిర్వహించారు. బ్రహ్మపుష్కరిణి సోపానాలపై నున్న భక్త జన సమూహం ప్రదక్షిణలను మెట్లపై నుండి అనుసరించారు. బుక్కా, గులాలు ఇత్యాది పూజా ద్రవ్యాలు ఉత్సవ మూర్తులపై చల్లి భక్తి శ్రద్ధలతో కైమోడ్పులిడి ప్రార్థించారు. అనంతరం కోనేరు మధ్య భాగానగల వేదికపైనున్న భోగ మటపంలోని ఊయలలో స్వామిని అసీనుల గావించి డోలోత్సవం విర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య భక్తులు ఇరుకైన మార్గం గుండా ప్రవేశించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి డోలు ఊగుచుండగా దర్శించిన భక్తులకు వేద పండితులు చతుర్వేద మంత్ర పఠనా లతో ఆశీస్సులు అంద చేశారు. జయజయ ధ్వానాలు మిన్నంటగా, పూజా ద్రవ్యాలను చల్లి భక్తులు

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

### నిజామాబాద్ ఎం పి టిక్కట్టు

# కొత్తవారికేనా?

స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించకుండా పెండింగ్ లో ఉంచడం విశేషం. నిజామాబాద్ నుంచి కాంగ్రెస్ టికెట్ రేసులో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ముందున్నారు. సామాజిక సమీకరణాలు, ఆర్థిక స్తోమత దృష్ట్యా జీవన్ రెడ్డికి టికెట్ ఇవ్వకపోతే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని తెలుస్తున్నది. 29 మార్చి 2025 వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవీ కాలం ఉన్నందున మంత్రి పదవి ఇవ్వడంలో సాంకేతిక అవరోధం ఉండదు. ఎమ్మెల్సీ లకు కూడా ఒకటో, రెండో మంత్రి పదవులు ఇవ్వడం ఆనవాయితీ కూడా.

నిజామాబాద్ లో ధర్మపురి అరవింద్ (బీజేపీ), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్) లు తమ అభ్యర్థులుగా ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించాయి. వీరు ఇద్దరూ మున్నూరు కాపు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డితో పాటు ముత్యాల సునీల్ రెడ్డిల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరు ఇద్దరు కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరు పరిశీలనలో ఉన్నప్పటికీ ఇటీవల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో అతను పోటీ నుంచి తప్పుకున్నట్లే. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, వైద్యురాలు డా. కవితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ ఎల్. రమణ ను కాంగ్రెస్ లోకి ఆహ్వానించి టికెట్ ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తున్నది. ఎల్. రమణ ఎమ్మెల్యే గా, రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు.

తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలలో 3 ఎస్సీ, 2 ఎస్టీలకు రిజర్వ్. ఎంఐఎం కంచుకోట అయిన హైదరాబాద్ ను మినహాయిస్తే జనరల్ క్యాటగిరీ లో మిగిలినవి 11 సీట్లు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించడం కోసం బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని యోచిస్తోంది. కాంగ్రెస్ ఇప్పటి వరకు ప్రకటించిన తొమ్మిది సీట్లలో చల్లా వంశీచంద్ రెడ్డి (మహబూబ్ నగర్), కుందూరు రఘువీర్ రెడ్డి (నల్గొండ), డా. జి. రంజిత్ రెడ్డి (చేవెళ్ల), పట్నం సునీతా మహేందర్ రెడ్డి (మల్కాజిగిరి) నలుగురు రెడ్డీలకు టికెట్లు ఇచ్చింది. బలరాం నాయక్ (మహబూబాబాద్ – ఎస్టీ), డా. మల్లు రవి (నాగర్ కర్నూల్ – ఎస్సీ), గడ్డం వంశీ కృష్ణ (పెద్దపల్లి – ఎస్సీ), బీసీ అభ్యర్థులు సురేష్ కుమార్ షెట్కార్ (జహీరాబాద్), దానం నాగేందర్ (సికింద్రాబాద్) లకు టికెట్లు ప్రకటించారు. ఆదిలాబాద్ (ఎస్టీ), వరంగల్ (ఎస్సీ), హైదరాబాద్, ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ ఎనిమిది సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది.

## ఘనంగా హోలీ సంబురాలు



సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకుంటున్నారు. కాగా.. హోలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. హోలీ ఆడిన తర్వాత స్నానం చేసేందుకు వార్ధా నదికి వెళ్లిన నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. యువకుల మృతదేహాలను గుర్తించారు. నలుగురు యువకులు కౌటాల మండలం నదిమాబాద్‌కు చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కౌటాల ఆస్పత్రికి తరలించారు.ఇటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట వీధిలో మినీ వాటర్ ట్యాంక్ కూలింది. ఈ ఘటనలో బాలిక చనిపోయింది. రాత్రి కామదహనం సందర్భంగా వేసిన మంటలకు పక్కనే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ వేడెక్కి కూలడంతో బాలిక ప్రణతి చనిపోయింది. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలోనూ విషాదం చోటుచేసుకుంది. నందుపల్లికి చెందిన జగన్, సురేష్ హోలీ ఆడి స్నానం చేసేందుకు వెళ్లి పెద్ద చెరువులో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో జగన్, సురేష్ మృతదేహాలను వెలికి తీయించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.హోలీ వేడుకల్లో భాగంగా స్నేహితులతో కలిసి విశాఖ ఆర్కే బీచ్‌కు వచ్చిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వెంటనే అప్రమత్తమైన లైఫ్ గార్డ్స్ ఆ ఇద్దరిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. యువకులు కౌశిక్, బషీర్‌గా గుర్తించారు.

### ఆరో జాబితా విడుదల చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,మార్చి25 (ప్రజా మంటలు):

మరికొద్ది రోజుల్లో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థుల ప్రకటనలో బిజీగా మారాయి. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల ఆరో జాబితా విడుదల చేసింది. ఎలాగైనా సరే అధికారం చేపట్టాలని భావిస్తున్న ఇండియా కూటమి ఓ వైపు.. మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ మరోవైపు పావులు కదుపుతున్నాయి. ఈ పరిణామాల మధ్య అభ్యర్థుల ప్రకటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్య నేతలు, సీనియర్ నేతలు, కొత్త నేతలు ఇలా అన్ని వర్గాలను బేస్ చేసుకుని క్యాండేట్స్ లిస్ట్ రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కూడిన ఆరో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు.రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమండ్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. కాగా ఆదివారం నే కాంగ్రెస్ అభ్యర్థుల ఐదో జాబితాను విడుదల చేసింది.

### విమానాశ్రయంలో కొకైన్ స్వాధీనం

ముంబై,మార్చి25 (ప్రజా మంటలు):

ముంబయి విమానాశ్రయంలో అధికారులు భారీగా కొకైన్ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కెన్యా రాజధాని నైరోబీనుంచి వచ్చిన ఒక మహిళ వద్ద మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. ఆ మహిళ ధరించిన బూట్లు, షాంపూ బాటిల్, మాయిశ్చరైజర్ బాటిల్ అడుగున తెల్లటి పౌడర్ ను దాచినట్లు వెల్లడైంది. అధికారులు స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ దాదాపు 20 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.

## 17న భద్రాద్రి కళ్యాణోత్సవం

### అందుబాటులోకి టిక్కెట్లు



భద్రాచలం, మార్చి25 (ప్రజా మంటలు): దక్షిణాది అయోధ్య భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వచ్చే నెల 17న శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన సెక్టార్ టికెట్లను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. నవమి రోజు ఉభయ దాతల టికెట్ రుసుము రూ.7,500 కాగా దీనిపై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. అదేవిధంగా రూ.2500, రూ.2000, రూ.1000, రూ.300, రూ.150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. ఏప్రిల్ 18న పట్టాభిషేక మహోత్సవం సెక్టార్ టికెట్ల ధరను రూ.1500, రూ.500, రూ.100గా నిర్ణయించారు. వీటిని కొనాలనుకునేవారు భద్రాది టెంపుల్ తెంగాణ ఇన్ అనే వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని అధికారులు తెలిపారు. కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకునే వెసులుబాటునూ కల్పించారు. దీనికోసం రూ.5 వేలు, రూ.1116 టికెట్లనూ వెబ్‌సైట్‌లో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వెల్లడించారు. కాగా, సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయం తానీషా కల్యాణ మండపంలో తమ ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాలని చెప్పారు.

## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్

### 17 స్థానాలకు బిఆర్ఎస్ ఎంపిక పూర్తి

హైదరాబాద్, మార్చి25 (ప్రజా మంటలు):



లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖారారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్– ఆత్రం సక్కు,మల్కాజిగిరి– రాగిడి లక్ష్మారెడ్డి,ఖమ్మం–నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్– మాలోత్ కవిత,కరీంనగర్– బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి– కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్– మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల– కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్– కడియం కావ్య, జహీరాబాద్– గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్– బాజిరెడ్డి గోవర్ధన్, సికింద్రాబాద్– పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్– ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి– క్యామ మల్లేశ్, నల్లగొండ– కంచర్ల కృష్ణారెడ్డి

మెదక్– వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్– గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

### కొత్తూరులో భారీగా ఆల్ఫాజోలం పట్టివేత

రంగారెడ్డి,మార్చి25 (ప్రజా మంటలు):

రంగారెడ్డి జిల్లా కొత్తూరులో భారీగా ఆల్ఫాజోలం పట్టుబడింది. కొత్తూరులో ఆల్ఫాజోలం తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి కిలో ఆల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.15 లక్షలు ఉంటుందని చెప్పారు. ముఠాలో ముగ్గురిని పట్టుకున్నామని, మరొకరు తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. మూడు ఫోన్లు, కారును సీజ్ చేశామని చెప్పారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, అనిల్ గౌడ్ అనే వ్యక్తి ఏడాది క్రితం సుధాకర్, శరత్‌బాబులతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడని ప్రాథమిక విచారణలో తేలింది. అంతా కలిసి నాగర్ కర్నూలుకు చెందిన నర్సింహులు అనే వ్యక్తి నుంచి ఆల్ఫాజోలం సేకరిస్తున్నారని తెలిసింది. దానిని చుట్టుపక్కల జిల్లాల్లోని కల్లు దుకాణాలకు అమ్ముతున్నట్లు వెల్లడైంది. పట్టుబడిన కిలో

ఆల్ఫాజోలం సుమారు 6 లక్షల లీటర్ల కల్లులో కలపడానికి సరిపోతుందని అధికారులు పేర్కొన్నారు.



## వైభవంగా ఉగ్ర నరసింహ డోలోత్సవం

తమ ఇష్ట దైవాన్ని కొలిచారు. అర్చకులు శ్రీనివాసాచార్య, వంశీ, విజయ్, అరుణ్ లచే భక్తులు తులసీ కంకణాలను కట్టించు కున్నారు. ఆధ్యాత్మిక ప్రాసంగికులు, ప్రముఖ గాయకులు జగదీశ్ శర్మ నరసింహ శతక పద్యాలు వినిపించారు. దేవ స్థానం ఈఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్, సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాట్లు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహా రెడ్డి, ఎస్ ఐ ఉదయ్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల జిల్లాలోని ప్రత్యేక పోలీసు బృందాలు, హోంగార్డులు, ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసుకోకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యేక బస్సుల ద్వారా భక్తులను గమ్యాలకు చేర్చారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్, దావ వసంత, కరీంనగర్ డీ సీ ఎం ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ ఇందారపు రామయ్య, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు దర్శనాలు చేసుకున్నారు.

## ఫోన్లు ట్యాప్ నేరాన్ని అంగీకరించిన నిందితులు

భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. మరోవైపు విచారణ సమయంలో ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావు, రాధాకిషన్ పేర్లను నిందితులు వెల్లడించారని పోలీసులు తెలిపారు. వారిని కూడా విచారించాల్సి ఉన్నందున వారిపై లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు.తొలుత ఎస్ఐబీలో ఆధారాల ధ్వంసం కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావును విచారిస్తున్న క్రమంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇదంతా అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో వెల్లడించాడు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు, ఉపఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకొని ట్యాపింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో, తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీలుగా విధులు నిర్వర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఐన్యూస్ మీడియా నిర్వాహకుడు శ్రవణ్‌రావు అరువెల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురూ ఇప్పటికే దేశం దాటినట్లు వెల్లడి కావడంతో లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. కాగా కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారట.ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఏంటో ఇప్పుడు చూద్దాం. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం. కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్‌పై కేసు నమోదైన తర్వాత.. తిన్నగా ఆయన అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్ ఆదేశాల మేరకే హార్డ్ డిస్కులను ప్రణీత్‌రావు ధ్వంసం చేసినట్లు విచారణలో నిగ్గు తేలింది. ప్రస్తుతం వాటిని రికవరీ చేసిన పోలీసులు.. డిస్కుల నుంచి సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నారు. విపక్ష నేతలు, అధికారులు, ఇతరుల ఫోన్లను అనధికారికంగా ట్యాపింగ్ చేయడానికి ప్రభాకర్‌రావు ఆదేశాలే కారణమని భుజంగరావు, తిరుపతన్న వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం వెనక బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఉన్నట్లు విచారణలో తేలిపోయింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు కీలక నిందితులు విచారణలో చెప్పిన పేరు ప్రభాకర్‌రావు. ఆయన ఆదేశాలతో విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది. ప్రభాకర్‌రావు కూడా పాత్రధారి అని దర్యాప్తు అధికారులు ఖరారు చేశారు. సూత్రధారులు ఎవరనేది తెలియాలంటే ప్రభాకర్‌రెడ్డి అరెస్టు కావాల్సిందేనని చెబుతున్నారు. ఆయనను విచారిస్తే ఎవరి ఆదేశాల మేరకు ఫోన్ల ట్యాపింగ్ చేశారో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ప్రధాన సూత్రధారులకు వ్యతిరేకంగా కేసు బలంగా ఉండాలంటే ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకమని న్యాయనిపుణులు చెబుతున్నారు.

**ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ కీలక నేత**

**– ఆరా తీస్తున్న పోలీసులు**

భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ రిపోర్టులో పశ్చిమ మండలం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఇక అదనపు ఎస్పీలు భుజంగరావు , తిరుపతన్న రిమాండ్ రిపోర్టు లో పశ్చిమ మండలం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆ కీలక నేతతోపాటు మరో నాయకుడికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ఎవరనే విషయాన్ని వెల్లడించకున్నా ఇవాళ వారికి సీఆర్‌పీసీ సెక్షన్ 41 కింద నోటీసులు జారీ చేసి విచారించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### కాంగ్రెస్ ఆరో జాబితా..

స్థానంలో ఈసారి ఆమె కుమార్తె ప్రియాంక గాంధీని రంగంలోకి దింపుతారనే ప్రచారం జరుగుతోంది.ఈ రెండు స్థానాల్లో గాంధీ కుటుంబసభ్యులే పోటీ చేస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా దీనిపై పార్టీ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. హోలీ తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటారని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఇటీవల వెల్లడించారు. దీంతో, పార్టీ తదుపరి జాబితాలో ఈ స్థానాలపై ప్రకటన ఉండొచ్చని తెలుస్తోంది.

## వైద్యారోగ్యశాఖలో పెండింగ్ పోస్టులు

ఆశ్రయించారు.ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన కోర్టు ఇచ్చిన ఆదేశాలతో 2023లో పూర్తి స్థాయి డీఎంఈ పోస్టును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, ఆ స్థానాన్ని ఇప్పటి వరకు భర్తీ చేయలేదు. ఈ పోస్టు భర్తీ కోసం రేవంత్ సర్కార్ ఫిబ్రవరి 6న డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీని (డీపీసీ) ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సీనియర్ జాబితాను తయారు చేసినప్పటికీ.. ఎన్నికల కోడ్ కారణంగా నియామకాన్ని చేపట్టలేదు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత వైద్యారోగ్యశాఖలో నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## హోలీ పండగవేళ విషాదం

### - స్నానానికి వెళ్లిన నలుగురు గల్లంతు

**ఆసిఫాబాద్,**(ప్రజా మంటలు):

పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు.. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హోలీ ఆడిన అనంతరం నలుగురు యువకులు వార్ధా నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నలుగురు కూడా మండల కేంద్రంలోని నదిమాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ది.

# లండన్‌లో రోడ్డు ప్రమాదం

## నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ దుర్మరణం



**లండన్, మార్చి 25 (ప్రజా మంటలు):** నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ (33) లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో కొచ్చర్ పీహెచ్‌డీ చేస్తున్నారు. యూనివర్సిటీ నుంచి ఇంటికి సైకిల్‌పై వస్తుండగా వెనక నుంచి వచ్చిన ట్రక్ బలంగా ఢీ కొంది. తీవ్ర గాయాలైన కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. కొచ్చర్ మృతిని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'లైఫ్ ప్రోగ్రామ్‌లో చీస్తా కొచ్చర్ తమతో కలిసి పనిచేసింది. లైఫ్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసేందుకు లండన్ వెళ్లింది. జీవితంలో మరింత ఉన్నత స్థానంలోకి వెళ్లాల్సిన సమయంలో విషాద ఘటన జరిగింది. చీస్తా కొచ్చర్ తెలివైంది, ధైర్యవంతురాలు. త్వరగా మనల్ని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది అని' ఎక్స్‌లో అమితాబ్ కాంత్ పోస్ట్ చేశారు. మార్చి 19వ తేదీన చెత్త తీసుకెళ్లే ట్రక్ కొచ్చర్‌ను ఢీ కొంది. ఆ సమయంలో ఆమె భర్త అక్కడే ఉన్నాడు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. 'లండన్‌లో చీస్తా కొచ్చర్ కాలేజీ నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ ఘటన తమ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది అని' చీస్తా కొచ్చర్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ లింక్‌డిన్‌లో రాసుకొచ్చారు. గత ఏడాది సెప్టెంబర్‌లో చీస్తా దంపతులు లండన్ వెళ్లారు. అంతకుముందు గురుగ్రామ్‌లో నివసించారు. ఢిల్లీ యూనివర్సిటీ, అశోక వర్సిటి, యూనివర్సిటీస్ ఆఫ్ పెన్సిల్వేనియా, చికాగోలోనూ చీస్తా కొచ్చర్ చదువుకున్నారు. 2021-23 వరకు నీతి ఆయోగ్‌లో నేషనల్ బిహేవియరల్ ఇన్‌సైట్స్ విభాగంలో సీనియర్ సలహాదారుగా పనిచేశానని చీస్తా కొచ్చర్ లింక్‌డిన్ ప్రొఫైల్‌లో రాసుకున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పీహెచ్‌డీ చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్టు కోసం పనిచేశారు. చేష్ఠా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్ చేస్తుండగా.. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైన వ్యక్తి. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్ఎస్ఈ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా.. ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ (రిటైర్డ్) మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగ్రామ్‌లో నివాసముండే చేష్ఠా.. సెప్టెంబరులోనే పీహెచ్‌డీ కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె దిల్లీ విశ్వవిద్యాలయం, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

## పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ   రేవంత్ పాలనాతీరుపై ప్రజల్లో భరోసా



**హైదరాబాద్,మార్చి 25 (ప్రజా మంటలు):** తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే అస్త్రం కాబోతున్నది. అయితే గత వందరోజుల పాలన తీరు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ప్రజల్లో కూడా సానుకూలత ఏర్పడింది. దీంతో ఆ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెల్చుకునేందుకు వ్యూహం పన్నుతోంది. మరీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరు ప్రజల్లో బాగా నాటుకు పోయింది. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం ఏర్పడుతోంది. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఏర్పడింది. అలాగే మోడీ పాలనా వైఫల్యాలను కూడా కాంగ్రెస్ ప్రచారంలో ఎండగట్టబోతున్నది. మరోవైపు ఎన్నికల్లో అభ్యర్థులను దింపడమే కష్టంగా మారిన తరుణంలో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి ఎంపి సీట్లు గెలవడం గడ్డుగా మారింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ మెల్లగా విమర్శలకు దిగుతున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై తొలిసారిగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర పార్టీలు ఉన్నా.. తారాస్థాయి పోరుమాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉండబోతోంది. ఇటీవల చేసిన కొన్ని సర్వేల్లో బిజెపి,కాంగ్రెస్‌లకు మాత్రమే పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు తమ నమ్మకమైన సంస్థలతో సర్వేలు చేయించుకుంటున్నాయి. సర్వేల్లో వచ్చిన ఫలితాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ.. తమతమ పార్టీల బలోపేతానికి కృషి చేసే ఆలోచనల పడ్డారు అగ్రనేతలు. పార్లమెంటులో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిలిచింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకమైన నాటి నుంచి తనదైన శైలిలో ముందుకు పోతున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధ్యక్ష పదవిని చేతబూని.. అంపశయమీద ఉన్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఊపిరి పోశారని రాజకీయ విశ్లేషకులు అప్పుడే చెప్పారు. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్నట్లు ఉన్న రేవంత్ రెడ్డికి.. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు సాధించడం సవాల్ లాంటిదే. సర్వేల్లో చూస్తే.. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం ఉంది.. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.



# రైతు సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలం

## నీళ్లు లేక అల్లాడుతున్న రైతాంగం

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,మార్చి 25 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డిలతో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. లక్ష్మీభాయి తండాకు వెళ్లినప్పుడు రైతుల కళ్లల్లో కన్నీళ్లు, ఆవేదన తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. ఒకరైతు సత్తెమ్మ పొలంలోకి వెళ్లి చూడగా 4 బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. బావుల పూడిక తీసేందుకు క్రేన్లను అద్దెకు తీసుకుంటున్నారు. దాదాపు రూ.4 లక్షల రూపాయాలు అప్పు అయిందని, తమ దృష్టికి వచ్చిందన్నారు. లక్ష్మీ అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు, శివశంకర్ 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు సరిగా రాక.. మరోవైపు ప్రభుత్వం నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గత 10 ఏళ్లలో తమకు ఇలాంటి పరిస్థితి తొలిసారి వచ్చిందని తండా వాసులు చెప్పినట్లు గుర్తుచేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'కేవలం 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే, ప్రజా సమస్యలు వీరికి పట్టవని తేలిపోయింది. కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. కానీ ప్రజల దృష్టి మరల్చేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ లేక, రైతు బంధు రాకపోవడం, కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెల్వక రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. నీళ్లు లేక పంటలు ఎండపోవడం, వడగళ్ల వాన, అకాల వర్షాలతో మొత్తం 20 లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లింది. రైతులను కలిసిన మంత్రి ఉన్నాడా. లేక రైతులకు ప్రభుత్వం ఉందని అధికారులను పంపించి అయినా భరోసా కల్పించారా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఒక్కరైతు కూడా బోర్లు వేయలేదు. కానీ కాంగ్రెస్ వంద రోజుల పాలనలో బోర్లు వేసి అప్పులై ఆత్మహత్యలు, కొత్త మోటార్లు కొనుక్కోవడం, క్రేన్లు తీసుకొచ్చి ఖర్చు చేయడం చూస్తున్నాం. డబ్బులు చెల్లించాలని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపిస్తోందని' ఓ వీడియోను సైతం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తమకు సంబంధం లేదని అధికారులు చెప్పినట్లుగా ఉన్న వీడియోను హరీష్ రావు మీడియా ఎదుట ప్రదర్శించారు. రంగారెడ్డిలో అప్పులు కడతారా, లేక కేసులు పెట్టాలా అని బ్యాంకు అధికారులు ప్రజల్ని, రైతుల్ని వేధిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడమే కారణమని చెప్పారు. రైతుల కోసం మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. 2 లక్షల రుణమాఫీ మోసం, రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ పెద్ద దగా అని హరీష్ రావు మండిపడ్డారు.

# కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరం

## పార్టీ నిర్ణయాలపై తప్పుడు ప్రకటనలు

## ఉపేక్షించబోమని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరిక



**హైదరాబాద్,మార్చి 25 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ నిర్ణయాలను విమర్శిస్తూ మీడియాకు ఎక్కుతున్న నేతలకు కాంగ్రెస్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇలా విమర్వలకుద ఇగేవారిని ఉపేక్షించబోమని తెలిపింది. ఏదైనా పర్టీ వేదికలపైనే మాట్లాడాలని సూచించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి 3 నెలలు తిరక్కుండానే ఆ పార్టీలో అసమ్మతి రాగాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల టికెట్లను ప్యారాచుట్ నేతలకు కేటాయించడాన్ని సీనియర్లు తప్పుబడుతున్నారు. మొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఎల్ నిరంజన్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేయగా, నిన్న వీ హనుమంతరావు ఆయనకు గొంతు కలపడంతో ఆ పార్టీలో నివురుగప్పిన నిప్పులా రాజకుంటున్న అసమ్మతి ఒక్కసారిగా బట్టబయలైంది. దీంతో ముదురుతున్న అసమ్మతిని మొగ్గ దశలోనే తుంచేసేందుకు టీపీసీసీ అప్రమత్తమైంది. అసమ్మతి నేతలు గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్లు పెట్టకుండా కట్టడి చర్యలు చేపట్టింది. తాజాగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఎంత సీనియర్ అయినా చర్యలు తప్పవని హెచ్చరించింది. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ మీడియాలో ప్రకటనలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీ నిర్ణయాలను అందరూ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేశారు. భిన్నాభిప్రాయాలు ఉంటే పార్టీలో అంతర్గంగా తెలియజేయాలన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సీనియర్లపైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరొకవైపు ఎంపీ సీట్ల కేటాయింపు, మరోవైపు నామినేటెడ్ పోస్టుల చిచ్చు అధికార కాంగ్రెస్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో కనీసం 12 లోక్‌సభ సీట్లను గెలుచుకోవాలన్న లక్ష్య సాధనకు పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా సహకరించవేమోనని పార్టీ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో దశాబ్దం తర్వాత కాంగ్రెస్‌కు అధికారం దక్కడంతో ఇంతకాలం ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా తమకు మంచి రోజులు వస్తాయని గంపెడాశతో ఎదురు చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు లభించకపోయినప్పటికీ కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశమైనా దక్కుతుందని భావించారు. ఇప్పుడు ఆ ఆశలు కూడా ఆవిరైపోవడంతో సీనియర్లకు మింగుడు పడటం లేదు. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన నాయకులను అప్పటికప్పుడు కాంగ్రెస్‌లో చేర్చుకుని లోక్‌సభ టికెట్లు ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కొందరు నేతలు బాహాటంగానే అసమ్మతి గళాన్ని విప్పుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వ వైఖరిని తూర్పారబడుతున్నారు. దీంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులు కూడా ఆందోళన చెందుతు న్నారు. తమ విజయానికి పార్టీ క్యాడర్ సహకరిస్తుందా? లేదా? అని అనుమానిస్తున్నారు. ÷రిత్త సరుకును అమ్ముకునేందుకు పాత సరుకును 'క్లియరెన్స్ సేల్' పేరుతో కారుచౌకగా అమ్మడం వ్యాపారులు అనుసరించే చిట్కా. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని టీపీసీసీ సైతం ఇదే విధానాన్ని అనుసరిస్తున్నది. ఖమ్మం ఎంపీ టికెట్‌ను తనకు అనువైన వ్యక్తికి ఇప్పించుకునేందుకు రేణుకా చౌదరిని రాజ్యసభకు పంపిన రేవంత్‌రెడ్డి.. వరంగల్ టికెట్‌ను ఆశించిన సిరిసిల్ల రాజయ్యకు స్టేట్ ÷నాన్స్ కార్పొరేషన్ పదవిని, భువనగిరి టికెట్‌ను ఆశించిన పటేల్ రమేశ్‌రెడ్డికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన విషయం విధితమే. నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను డాక్టర్ మల్లు రవికి కట్టబెట్టాలన్న ఆలోచనతో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇంతకాలం ఆయా పదవులపై ఆశలు పెట్టుకున్న నాయకుల్లో అసమ్మతి రాజుకుంటున్నది. నామినేటెడ్ పోస్టుల పందేరం కూడా రేవంత్ మంత్రివర్గ సహచరుల మధ్య అగ్గి రాజేస్తున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నామినేటెడ్ పోస్టులన్నీ మంత్రి శ్రీధర్‌బాబు అనుచరులకే దక్కాయని అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. పదవులు ఇచ్చే ముందు మాటమాత్రానికైనా సంప్రందించలేదని సన్నిహితుల వద్ద వాపోయినట్టు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరకు ఒక్క కార్పొరేషన్ పదవి కూడా దక్కకపోవడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహంతో రగిలిపోతున్నారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి విజయంలో కీలకభూమిక పోషించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి తమ నామినేటెడ్ పోస్టులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆ పదవులను స్వీకరించేందుకు వారు విముఖతతో ఉన్నట్టు సమాచారం. ఈ అసమ్మతి సెగలన్నీ ఏ క్షణమైనా భగ్గుమనే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# సొంతపార్టీలోకి రావడం ఆనందంగా ఉంది

## బిజెపిలో చేరికపై గాలి జనార్ధన్ రెడ్డి ప్రకటన




**బెంగళూరు,మార్చి 25 (ప్రజా మంటలు):** సొంత ఇంటికి వచ్చినంతగా ఆనందంగా ఉందని మాజీమంత్రి గాలి జనార్థన్ రెడ్డి అన్నారు. బిజెపిలో చేరిన గాలి, మోడీ మరోమారు ప్రధాని కావడం లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. బీజేపీలో చేరాలని మంచి నిర్ణయం జనార్దన్ తీసుకున్నారు. తిరిగి సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉంది. దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేందుకు తనవంతుగా సహకారం అందిస్తా. బీజేపీలోకి ఎలాంటి షరతులు లేకుండా వచ్చా. పార్టీలో తనకు ఎలాంటి పదవి వద్దు. పార్టీ విలీనం చేసే ముందు కార్యకర్తల అభిప్రాయం తీసుకున్నా. అండగా ఉంటారని హామీ ఇచ్చారు. బీజేపీ తనకు తల్లి వంటిది అని' గాలి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆయన పార్టీలో చేరడంతో బీజేపీ బలోపేతం అయ్యింది. జనార్దన్ సతీమణీ, అతని స్నేహితులు బీజేపీలో చేరడం శుభపరిణామం. ఇది కర్ణాటక బీజేపీకి కలిసి వస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 28 సీట్లను బీజేపీ గెలుస్తుంది. జనార్దన్‌ను హృదయ పూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నా అని సీనియర్ నేత యడియూరప్ప అభిప్రాయ పడ్డారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనార్దన్ రెడ్డి బీజేపీని వీడి కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీని ఏర్పాటు చేశారు. గంగావతి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు. లోక్ సభ ఎన్నికలకు ముందు పార్టీని బీజేపీలో విలీనం చేశారు. యడియూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జనార్దన్ రెడ్డి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మైనింగ్ కుంభకోణంలో జనార్దన్ రెడ్డి జైలుకు కూడా వెళ్లి వచ్చారు.

లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు. ఆయనతోపాటు భార్య అరుణ లక్ష్మీ బీజేపీలో చేరారు. లోక్ సభ ఎన్నికల వేళ కర్ణాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కర్ణాటక రాజ్య ప్రగతి పక్ష పార్టీ భారతీయ జనతా పార్టీలో విలీనం అయ్యింది. కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర సమక్షంలో తన పార్టీని విలీనం చేస్తున్నట్టు మైనింగ్ వ్యాపార దిగ్గజం గాలి జనార్దన్ రెడ్డి ప్రకటించారు.

# భారత్‌లో విలీనం కావాలని కశ్మీర్ ప్రజల నుంచే డిమాండ్లు

## భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**కశ్మీర్, మార్చి 25 (ప్రజా మంటలు):** భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. హోలీ సందర్భంగా లద్ధాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ దేశ రాజధాని, ముంబై ఆర్థిక రాజధాని అయితే లద్ధాఖ్ మన శౌర్యానికి రాజధాని అని అభివర్ణించారు. కాశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను దాదాపు ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే భారత్ పై దాడి చేసి ఆక్రమించుకోవాలనుకుంటే అక్కడి ప్రజలు భారత్‌లో విలీనాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పైగా కాశ్మీర్ ప్రజలు దీనిపై గట్టిగా డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా అంటే.. ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు లేవన్నారు. భారత్ ఏ దేశంపైనా దాడి చేయాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. అలాగే భారత్ పై ఎవరైనా దాడి చేయాలని ప్రయత్నిస్తే వాళ్ళకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఒక్క పాకిస్తానే కాదు.. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదని వివరించారు. అయితే పాక్ ఇతరుల భూభాగాన్ని ఆక్రమించినప్పటకీ పీవోకే స్వయంగా భారత్‌లో విలీనం అవుతుందని తనకు నమ్మకం ఉన్నట్లు వెల్లడించారు. భారత్ కు పొరుగువారితో మంచి సంబంధాలు ఉన్నాయి. తాము కూడా ఈ సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నామన్నారు. అయితే దేశ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి కాదు అని వివరించారు. ఎవరైనా భారతదేశ ప్రతిష్టపై దాడి చేస్తే, దానికి తగిన సమాధానం చెప్పే శక్తి తమ దేశానికి ఉందన్నారు. ఇప్పటికిప్పుడు చైనా నుంచి ఎలాంటి ముప్పు వచ్చినా భారత్ ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదిగిందని ఉద్ఘాటించారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం మంచిదని నాడు అటల్ జీ చెప్పేవారన్నారు. అయితే పొరుగు వారు ఇలా ఆలోచించరు అని వాజ్?పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

# ఎన్నికల ప్రచారంలో ఇక రాజధాని రగడ !

మనకు గుండెకాయ ఎలాంటిదో రాజధాని అన్నది కూడా అలాంటిదే. వెసలుబాటు కోసం కాలానుగుణంగా అక్కడోచోట, ఇక్కడో చోట రాజధాని పెట్టుకుని కార్యకలాపాలు నడుపుకుని ఉండవచ్చు. కాన రాజధాని మాత్రం ఒక్కటే అన్నది గుర్తించాలి. ఏ దేశానికైనా..అలాగే ఏ రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉండాలి. ఉంటుంది కూడా..ఎక్కడో ఒకచోట అవకాశాలను బట్టి అదికూడా వాతావరణాల కారణంగా రెండో రాజధాని ని కేవలం సమావేశాల కోసం ఏర్పాటు చేసుకుంటారు. రాజధాని అంటే అది గుండెకాయ లాంటిది. కానీ ఖర్మమేంటో కానీ ఎపికి ఇప్పుడు రాజధాని అన్నది లేకుండా పోయింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన ఎజెండా కాబోతున్నది. దీనిని ఎన్‌డిఎ కూటమి బలంగా చాటబోతున్నది. గత ఐదేళ్లలో సిఎం జగన్ రాజధాని అన్నది లేకుండా పాలన చేశారు. మూడు రాజధానులు అంటూ నాన్చారు. జగన్‌కు అనేక ఆలోచనలు ఉండవచ్చు. కానీ అవన్నీ అభివృద్ధిక దోహదం చేసేవిగా ఉండాలి. అలాచేసివుంటే ఇవాళ జగన్ నాయకత్వం మరింత బలోపేతం అయ్యేది. రాజధాని తాను అనుకున్నట్లుగా విశాఖకు తరలించి, కేంద్రంతో మాట్లాడుకుని దానినే రాజధాని చేసినా మంచి పేరు వచ్చి ఉండేది. కానీ ఆలాకూడా చేయలేదు. ఐదేళ్లుగా అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. పోలీస్ జులుంతో వారిని అణచి వేశారు. ఇప్పుడు వారంతా ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ అమరావతి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ వైపు అమరావతినే కొనసాగించాలని భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లుగా చేస్తున్న ఆందోళనకు విరామం ప్రకటించారు. గత ఐదేళ్లలో సిఎం జగన్ అడుగడుగునా నిబంధనల పేరుతో వారి ఆందోళనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పాదయాత్రలను చేసిన సిఎం జగన్ ఆనాటి సంగతులను మరచి రైతులను అడ్డుకున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అలాగే రాజధానిపై రైతులు ఆవేదనను అర్థం చేసుకుని తప్పులు సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. ఈ క్రమంలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇది రాష్ట్ర వ్యవహారంగా చెప్పి తప్పించు కుంది. అంతో ఇంతో రాజధాని కోసం కృషి చేసిన టిడిపిని అదేపనిగా



విమర్శించడమే లక్ష్యంగా మంత్రులు, సిఎం పనిగా పెట్టుకున్నారు. అమరావతి ఉద్యమాన్ని టిడిపి నడిపిస్తున్న ఉద్యమంగా చూపి తప్పించుకున్నారు. ఈ వ్యవహారం రేపటి ఎన్నికల్లో తప్పకుండా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకుని వచ్చి..తాను పట్టిన ఎపికి మూడు రాజధానులంటూ నిప్పు రాజేశారు. ఈ క్రమంలో ఏపీ రాజధాని విభజన వ్యవహారం చిచ్చు రాజేసింది.నిజానికి విశాఖపై మక్కువతోనే ఈ తతంగం అంతా నడిపించారన్నది సుస్పష్టం. మూడు రాజధానులు చేస్తున్నాం అన్న ప్రకటన చూసి అంతా ముక్కున వేలేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవహారంలో వైసిపి అభాసు పాలయ్యింది. సిఎం జగన్ తీరును తప్పు పట్టారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తాం అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చూసి నవ్వుకున్నారు. ఏ ప్రాంతానికి అయినా న్యాయం చేయడం వేరు..రాజధాని ఒక్కటే ఉండడం వేరన్న స్పృహలో వైకాపా నేతలు కాని, నాయకుల కానీ లేకుండాపోయింది. నిజానికి రాజధాని ఏర్పాటు... అభివృద్ధి యావత్తూ దానిచుట్టూ పరిభ్రమించాలి. నిరుద్యోగులకు బాసటగా నిలవాలి. కానీ ఎపిలో వైకాపా అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో గందరగోళం రేపింది. దీంతో రెండేళ్లుగా దీనిపై ఆందోళనలు..కోర్టులు.. నాయకుల చుట్టూ వ్యవహారం తిరుగుతూ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ క్రమంలో కేంద్రం కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించింది.. అయోధ్య రామాలయ సమస్య తీరినా ..ఈ సమస్య తీరేలా కనిపించలేదు. రాజధాని ఒక్కటే...అది విశాఖ మాత్రమేనని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించినా అదికూడా నెరవేర్చుకోలేక పోయింది. విశాఖపట్నాన్నే పూర్తి స్థాయి రాజధానిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆ పని చేసినా బగుండేది. కానీ అలా కాకుండా తప్పించుకునేందుకు మూడు రాజధానులు అంటూ మెలికలు పెట్టి కాలయాపన చేసింది. విపక్షంపై దుమ్మెత్తి పోసి కాలం గడిపింది. దీనికి ఎన్నికల్లో సమాధానం చెప్పేందుకు స్పష్టమైన కారణం లేదు.

రాయలసీమకు న్యాయ రాజధాని ఇచ్చేశామని, కర్నూలులో అది ఉంటుందని చెప్పుకున్నారు. అలాగే అమరావతిని అక్కడే ఉంచుతున్నాం.. దాని అభివృద్ధికి ఢోకా లేదన్నారు. అమరావతిని కదపట్లేదు అంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం మాటల గారడిగానే.. మాయ మాటలుగానే మిగిలిపోయాయి. నిజానికి ఈ మూడు రాజధానుల ముచ్చట వెనక పెద్ద మతలబు ఉండివుంటుంది. అందుకే తాను పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్న చందంగా మూడు రాజధానుల వ్యవహారం నడిపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రజలు మాత్రమే గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును సాకుగా చూపి ప్రజామద్దతు మాకే ఉంది..ఏమైనా చేస్తాం.. చెల్లుతుం దన్న భావనలో పాలకులు ఐదేళ్ల పాటు కాలయాపన చేశారు. దీనికి వారిచ్చే సమాధానం ప్రజలు ఆమోదించేదిగా లేదు. పేరుకు మూడు రాజధానులని చెబుతున్నప్పటికీ... అభివృద్ధి వికేంద్రీకరణ అని చెబుతున్నప్పటికీ.... రాజధానిని విశాఖకు మార్చాలన్నది ప్రభుత్వ ధృడ సంకల్పంగా మేరకు అయినా సాగివుంటే మంచి ఫలితం వచ్చేది. సముద్రతీరం కలిగి, ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖకు తొలినాళ్లలోనే రాజధాని తరలించివుంటే ఈ ఐదేళ్ల విశ్వాఖ రాజధాని హంగులను సంతరించుకుని ఉండేది. రాజధాని విశాఖ అంటే వ్యతిరేకత వస్తుంది కాబట్టే.. మూడు రాజధానులు అనే మాటను ప్రభుత్వం తెరపైకి తీసుకుని వచ్చిందని కొందరు చెబుతున్నారు. ప్రభుత్వం సృష్టించిన అమోయమయ సునామీలో పడి ఇప్పుడు రాజకీయ నేతలు విమర్శలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. బిజెపి,టిడిపి,కాంగ్రెస్, కమ్యూనిస్టులు అంతా కూడా అమరావతిని తరలించవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడాయి. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం ద్వారా ఓ ఉన్నత లక్ష్యాన్ని విస్మరించింది. మంత్రులు, అధికార పార్టీ నాయకులు తమ ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం రేపారు.ఈ క్రమంలో ఐదేళ్లపాటు ప్రచారంతో రాజధాని మరుగున పడింది. మరి రేపటి ఎన్నికల్లో జగన్ చెప్పే మాటలను ప్రజలు ఎలా తీసుకుంటాన్నది చూడాలి.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ స్క్రోయిల్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి. mantalukathalu@gmail.com

## విలువైన కానుక



రంగాపురం అనే చిన్న గ్రామంలో రాజేష్, రమేష్ మంచి స్నేహితులు. ఇద్దరూ కలిసి బడికి వెళ్లేవారు. రాజేష్ ఉన్నతమైన కుటుంబంలో జన్మించాడు. రమేష్ చాలా నిరుపేద కుటుంబంలో పుట్టాడు. రాజేష్ ఖరీదైన బట్టలు వేసుకునేవాడు. ఖరీదైన తిండి తినేవాడు. రమేష్ మధ్యాహ్నం ఒక్కోసారి భోంచేసేవాడు కాదు.

బడిలో స్నేహితుల దినోత్సవం అని, ఆరోజు ప్రత్యేకమైన రోజుగా ఏర్పాటు చేశారు. ఆరోజు మీకు తోచిన కానుకలు తెచ్చుకొని ఒకరికొకరు పంచుకొని గౌరవించుకోవాలి అని ఒక నియమం పెట్టారు. విద్యార్థులందరికీ అదొక సరదాగా తోచింది. ఆ రోజు కోసం ఎదురు చూశారు. ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. బడిలో ప్రార్థన ముగిసిన తర్వాత అందరూ వరుసగా నిలబడ్డారు.

ఇక మిగిలింది ఒకరికొకరు కానుకలు పంచుకోవడం. రాజేష్ పెద్ద చాక్లెట్ బాక్స్ తెచ్చాడు అవి చాలా ఖరీదైనవి. మరికొందరు బిస్కెట్స్ ఇలా ఎవరికి తోచినది వారు తెచ్చుకున్నారు ఒకరికొకరు పంచుకున్నారు. రమేష్ మాత్రం ఖాళీ చేతులతో వచ్చాడు. ఉపాధ్యాయుడు పిలిచి "నువ్వు ఏమి తీసుకురాలేదా.." అని అడిగాడు. తెచ్చాను సార్. మా నాన్న తీసుకొస్తారు అన్నాడు. అంతలోపే రమేష్ తండ్రి ఒక సంచి తెచ్చి అక్కడ పెట్టాడు. ఆ పిల్లవాడు చాలా పేదవాడు కాబట్టి..... సంచిలో ఏమి తెచ్చాడా అని అందరూ ఆసక్తిగా చూశారు.

రమేష్ తండ్రి సంచిలో నుండి మొక్కలు బయటికి తీశాడు. అందరూ ఆశ్చర్యపోయారు. మేము పేదవాళ్లం, ఇవి తప్ప వేరే కానుకలు ఇచ్చుకోలేం. "ఈ ప్రత్యేకమైన రోజు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని నా కోరిక" అని రమేష్ అనగానే ఉపాధ్యాయులు అందరూ చప్పట్లు చరిచారు.

"నువ్వు తెచ్చినది మామూలు కానుక కాదు"చాలా విలువైనది. భావితరాలకు పనికి వచ్చే చక్కటి కానుక"అంటూ రమేష్ ని దగ్గరకు చేరదీసి ఆ రోజు బహుమతికి ఎంపిక చేశారు ఉపాధ్యాయులు. ఆ అబ్బాయి చాలా ఆనందపడ్డాడు. జీవితం ఒక్కటే ఖరీదు అయిత సరిపోదు. మనసు గొప్పదై ఉండాలని గ్రహించారు అందరూ. రమేష్ కి విలువైన బహుమతి ఇచ్చారు ఉపాధ్యాయులు.

బళ్ల కృష్ణ వేణి
పలాస, శ్రీకాకుళం జిల్లా



## ఇక సెలవు

అందరుబీహితులారా!
ఇక సెలవు - స్నేహితులారా! మీకు సెలవు!! 2"
బాలురుబీఆడీపాడీఅలరించి-కలసిమెలసీ కవ్వించి!
అమ్మ నాన్న అన్న చెల్లి
ఆత్మీయులను మరిపించి!
అన్యోన్యంగా ఉన్నాము-ఆదర్శంగా(ఆనందంగా)
గడిపాము!!
బాలికలుబీకులమతభేదంలేక-కల్లాకపటంతెలియక!
గురువాజ్ఞలనుమీరక-తరగతిగదినివీడక!
క్రమశిక్షణతో ఉన్నాము-అక్షరజ్ఞానం పొందాము!!
అందరుబీఆచార్యులేఅండగా-అభిలాష తోడుండగా!
పాఠాలన్నీచదివి-
ప్రయోగాలెన్నోచేసి!
విద్యా బుద్ధులు నేర్చాము-విధేయులమై ఉన్నాము!
హితు!
బాలురుబీసభా స్థలం, సమాజ సేవ- శుభాశు
భమ్ములందొ?
ప్రచార పర్వం, ప్రజాసదస్సు-పండుగఉత్సవమందొ?
మళ్లి మనము కలుసుకుందాము- తప్పకమనసువిప్పి
చెప్పుకుందాము!2"
బాలికలు:భావాలు, బంధాలు, బ్రతుకు బాటఒక్కటై!
ఆశయము, అభిమతము,ఆచరణాలొక్కటై!
మళ్లి మనము కలుసుకుందాము- తప్పకమనసువిప్పి
చెప్పుకుందాము! హి!
అందరుబీశాస్త్ర జ్ఞాన సూత్రాలు- సర్వస్వము
గుర్తుంచుకొని!
సుమధుర భావచిత్రాలు-చెరగనిముద్రవేసుకొని!
విద్యాలయమును-
విడిపోతున్నాం!
విధాతలారా దీవించండీ!విధాతలారా దీవించండీ!!

కె. చందర్ రావు

## కామదహనంపై తమిళుల వింత ఆచారం

### మధురలో ప్రత్యేక పూజలు



**చెన్నై, మార్చి 25 (ప్రజామంటలు):** మనిషిని మహానీయుడిగా మార్చే 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషిమనస్సును, శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహానీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తరంలో ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోలీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ చంద్ర రాజీనామా

### భార్యకు ఇక్కెట్ నిరాకరణతో నిర్ణయం

**డిస్పూర్, మార్చి 25 (ప్రజామంటలు):** లోక్ సభ ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తోన్న ఆశవాహులు ఎక్కువ మంది ఉంటున్నారు. ఒక్కో చోట కనీసం నలుగురు అభ్యర్థులు అయినా ఉంటున్నారు. సామాజిక సమీకరణాలు, అభ్యర్థి చరిష్మా, విజయవాకాశాలు ఆధారంగా టికెట్ల కేటాయింపు జరుగుతుంది. ఓ మాజీ కేంద్రమంత్రికి సైతం టికెట్ దక్క లేదు. తన సతీమణికే టికెట్ ఇవ్వరా అని ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేశారు.నౌబోయిచా సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ చంద్ర పార్టీకి రాజీనామా చేశారు. భరత్ సతీమణి రాణి కాంగ్రెస్ నేత, కేంద్రమంత్రిగా పనిచేశారు. రాణికి లోక్ సభ టికెట్ కోసం భరత్ చంద్ర ప్రయత్నించారు. వివిధ కారణాలతో టికెట్ ఇవ్వలేదు. దీంతో భరత్ చంద్ర కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఏక వ్యాఖ్యంతో రాజీనామా లేఖను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పంపించారు. ఆదివారం నాడు అసోం కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ పదవికి కూడా భరత్ రిజైన్ చేశారు. లఖింపూర్ లోక్ సభ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఉదయ్ శంకర్ హజారికి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. అభ్యర్థిని ప్రకటించిన రెండు రోజులకు భరత్ చంద్ర కాంగ్రెస్ పార్టీని వీడారు. లఖింపూర్ లోక్ సభ నియోజకవర్గం రాణికి కంచుకోట. ఇక్కడి నుంచి ఆమె మూడుసార్లు విజయం సాధించారు. ఒకసారి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా విధులు నిర్వహించారు. మాజీ కేంద్రమంత్రికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ భరత్ చంద్ర రాజీనామా చేశారు.



## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు




**వేములవాడ,మార్చి 25 (ప్రజామంటలు):** రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం సందర్భంగా భారీగా భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారికి కోడె మొక్కులు చెల్లిస్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవాళ హోలీ పండుగ సెలవు దినం కావడంతో.. భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.ఆదివారం) రాజన్న ఆలయానకిఇ భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం అంతా కోలాహలంగా మరింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగాయి. రాజన్న భక్తులు ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు తర మొక్కులు చెల్లింఉకున్నారు. ప్రతి రోజు వేములవాడ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే భక్తులు వేల సంఖ్యలో రాస్తుండటంతో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంట అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇవాళ హోలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

## మోడీ వాటర్‌గన్‌లపై కాంగ్రెస్ మండిపాటు

**పలు ప్రాంతాలలో మోడీ చిత్రాలతో వాటర్‌గన్‌ల దర్శనం**



**గ్వాలియర్, మార్చ్ 25 (ప్రజామంటలు):** హెూలీ సెలబ్రేషన్స్ కు రాజకీయ రంగు పులుముకుంది. దేశంలోని పలు ప్రాంతాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రాలతో కూడిన వాటర్ గన్‌లు దర్శనమిచ్చాయి. వీటిని వినియోగిస్తూ జనం హెూలీ వేడుకలను జరుపుకుంటున్నారు. అయితే, ఈ వాటర్ గన్‌ల వినియోగంపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా, మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ప్రధాని మోడీ ఫోటో, కమలం గుర్తు కలిగిన వాటర్ గన్‌లు విరివిగా అమ్మకాలు జరుగుతున్నాయి. ఇది కాంగ్రెస్ పార్టీ నేతలను కలవరానికి గురి చేస్తోంది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆర్‌పీ సింగ్ బీజేపీ వైఖరిపై పలు విమర్శలు గుప్పించారు.ఇక, ప్రజా సమస్యలను పరిష్కరించడం కంటే బ్రాండింగ్‌పై కమలం పార్టీ దృష్టి పెట్టిందని కాంగ్రెస్ నేత ఆర్పీ సింగ్ ఆరోపించారు. మోడీ చిత్రాలతో కూడిన వాటర్ గన్స్, ఇతర హెూలీ సామగ్రి తయారీకి అయ్యే ఖర్చును మోడీ ప్రభుత్వం భరిస్తున్నట్లుందని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలు మోడీ చిత్రాలతో కూడిన వాటర్ గన్‌లను వినియోగించరని ఆర్పీ సింగ్ స్పష్టం చేశారు.

## 'కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టారు : మేం హెూలీకి దూరంగా ఉంటాం

**ఆమ్ ఆద్మీ పార్టీ కీలక ప్రకటన**

**న్యూఢిల్లీ, మార్చ్ 25 (ప్రజామంటలు):** దేశవ్యాప్తంగా హెూలీ పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వ మంత్రి అతిషి మర్లెనా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేస్తూ హెూలీ ఆడబోమని ఆమ్ ఆద్మీ పార్టీ తేల్చి చెప్పింది. ఎందుకంటే క్రూరమైన నియంత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో పెట్టాడు. అతిషి సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. ఇది విజయానికి చిహ్నం, క్రూరత్వంపై న్యాయానికి చిహ్నం. ఆమ్ ఆద్మీ పార్టీలోని ప్రతి నాయకుడు ఈ దుర్మార్గం, క్రూరత్వం, అన్యాయంపై పగలు రాత్రి పోరాడుతున్నారు. ఈ ఏడాది హెూలీ ఆడకూడదని ఆప్ నిర్ణయించుకున్నట్లు ఢిల్లీ ప్రభుత్వ మంత్రి అతిషి తెలిపారు. ఈ సంవత్సరం ఆమ్ ఆద్మీ పార్టీ రంగులతో ఆడుకోమని, హెూలీ జరుపుకోమని తేల్చిచెప్పిందని రాశారు. ఎందుకంటే క్రూరమైన నియంత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో పెట్టాడు. ఈ రోజు దేశం నుండి ప్రజాస్వామ్యాన్ని నిర్మూలించే ప్రయత్నంలో వారు ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదు. యావత్ దేశానికి విజ్ఞప్తి చేస్తూ అతిషి ఇంకా మాట్లాడుతూ, క్రూరత్వం, చెడుకు వ్యతిరేకంగా జరిగే ఈ యుద్ధంలో మాతో కలిసి రావాలని ఈ హెూలీ సందర్భంగా మీ అందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మీ కోసం మాత్రమే కాదు, మొత్తం ఢిల్లీ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పోరాటమన్నారు.వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందు, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు 9 సార్లు సమన్లు పంపిన తర్వాత, రెండు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత గురువారం అరెస్టు చేశారు. ఆ తర్వాత మార్చి 28 వరకు కేజ్రీవాల్ ఈడీ కస్టడీలో ఉన్నారు. భారత కూటమిలో చేరి ఆప్ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. కేజ్రీవాల్ అరెస్టు కారణంగా ప్రతిపక్షాలన్నీ మార్చి 31 ఉదయం 10 గంటలకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మెగా ర్యాలీని ప్రకటించాయి. ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఈ మహార్యాలీ నిర్వహిస్తున్నారు.



## హెూలీ సంబరాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి మార్చ్ 25 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంబరానంటిన కాంగ్రెస్ పార్టీ నాయకుల హెూలీ సంబరాలు.. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాట్లాడుతూ.... జీవితంలో హెూలీ పండుగ అనేది కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ జీవితంలో మరోసారి రాబోయే హెూలీ పండుగకు సంవత్సర కాలం పాటు అంగరంగ వైభవంగా ఆనందాలతో పిల్ల పాపలతో ఇంద్ర ధనస్సు వలె జీవితలలో సంతోషాలు నింపాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని మరోసారి ఈ విధంగానే హెూలీ పండుగ జరుపుకునే భాగ్యం ఆ దేవుని యొక్క ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్ అంబాల స్వామి, చల్లా మల్లికార్జున్, చల్లూరి వేణు, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, ఇంద్రనగర్ గ్రామశాఖ అధ్యక్షులు అంబాల రమేష్, రాజు, వేణు, వీణవంక రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## హిమాచల్‌లో విరిగిపడిన కొండచరియలు

**ఉనా, మార్చ్ 25 (ప్రజామంటలు):** హెూలీ పర్వదినాన హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఇక్కడ హెూలా మొహల్లాలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మరోవైపు మరో ఏడుగురు గాయపడ్డారు. ఉనా జిల్లా అంబ్ సబ్ డివిజన్‌లోని మేడిలో హెూలీకి సంబంధించి హెూలా మొహల్లా జరుగుతోంది. గాయపడిన వారిని ఉనా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టారు.హెూలీ రోజున సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో అంబ్‌లోని మేడి మేళా సెక్టార్ నంబర్ 5లోని చరణ్ గంగా వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇంతలో అకస్మాత్తుగా కొండపై నుంచి రాళ్లు పడటం మొదలైంది. పర్వతం నుండి రాళ్లు పడటం చూసి భక్తుల మధ్య తొక్కిసలాట జరగడంతో పాటు చరణ్ గంగలో స్నానం చేస్తున్న తొమ్మిది మంది భక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించగా అందులో ఇద్దరు భక్తులు మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఉనా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## మొండివైఖరి వదిలేసి భారత్ తో చర్చలు జరపండి!

**మాల్దీవుల మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ సూచన**



**న్యూఢిల్లీ, మార్చ్ 25 (ప్రజామంటలు):** మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జూ దేశ రుణ పునర్నిర్మాణాన్ని పరిశీలిస్తున్నట్లు మీడియా నివేదికలను తాను చూశానని మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ అన్నారు. దీనిపై భారత్‌తో మాట్లాడాలనుకుంటున్నాను.. అయితే ఆర్థిక సవాళ్లు భారతదేశం అప్పుల వల్ల కాదన్నారు. మాల్దీవులు చైనాకు 18 బిలియన్ల మాల్దీవుల రుఫియా MVR రుణాన్ని కలిగి ఉంది.. భారతదేశానికి 8 బిలియన్ల MVR రుణాన్ని కలిగి ఉంది అని తెలిపారు. దానిని తిరిగి చెల్లించే కాలం కూడా 25 సంవత్సరాలు అని చెప్పారు. అయితే, మా పొరుగు దేశం ( భారత్ ) సహాయం చేస్తారని నాకు నమ్మకం ఉంది.. మనం మొండి వైఖరిని అవలంబించడం మానేసి వారితో మాట్లాడటం ప్రారంభించాలని ముయిజ్జూని సోలిహే కోరారు.మాకు సహాయం చేసే అనేక పార్టీలు ఉన్నాయి.. కానీ ముయిజ్జూ రాజీ పడటానికి ఇష్టపడడు అని సోలిహే తెలిపారు. ముయిజ్జూ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవాలి అని పేర్కొన్నారు. ఎండీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులను ఈ సర్కార్ మళ్లీ ప్రారంభించి ప్రజలను మోసం చేస్తోందని మాజీ రాష్ట్రపతి అన్నారు. ఆ అబద్ధాన్ని కప్పిపుచ్చేందుకే ప్రస్తుత మంత్రి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలోనూ.. ఆ తర్వాత భారత్‌పై విమర్శలు చేయడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి.. మానవతా, వైద్య తరలింపు కోసం ఉపయోగించే మాల్దీవులలోని మూడు విమానయాన స్థావరాలలో మోహరించిన 88 మంది భారతీయ సైనిక సిబ్బందిని మే 10 నాటికి పూర్తిగా ఉపసంహరించు కోవాలని ప్రెసిడెంట్ ముయిజ్జూ డిమాండ్ చేశారు అనే విషయాన్ని సోలిహే గుర్తు చేశారు.ఇక, ఇప్పటికే 26 మంది భారతీయ సైనిక సిబ్బందితో కూడిన మొదటి బృందం మాల్దీవులను విడిచి పెట్టింది అని మాజీ అధ్యక్షుడు సోలిహే తెలిపారు. వారి స్థానంలో స్థానిక సైనికేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అయితే, మాల్దీవులకు భారతదేశం అత్యంత సన్నిహిత మిత్రదేశంగా ఉంటుందని ముయిజ్జు చెప్పారు.. ఏప్రిల్ 21వ తేదీన మాల్దీవుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ముందు భారత్‌తో సయోధ్యకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు బయటకు వచ్చాయి. చైనా మద్దతుదారు ముయిజ్జూ భారతదేశం నుంచి రుణ విముక్తి పొందడం కోసం ఇలాంటి కామెంట్స్ చేశాడని మాజీ ప్రెసిడెంట్ సోలిహ్ వ్యాఖ్యనించారు.

## కేజ్రీవాల్ అంటే ప్రధాని మోడీకి భయం

**శివసేన ఎంపీ సంజయ్ రౌత్**



**న్యూఢిల్లీ, మార్చ్ 25 (ప్రజామంటలు):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి భయం.. అందుకే ఆయనను అరెస్ట్ చేయించారని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు. అయితే, అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ మరింత ప్రమాదకరంగా మారారని ఆయన వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా వచ్చే ఆదివారం (మార్చి 31) ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఇండియా ఆప్ బ్లాక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇప్పటికే తెలియజేసింది.. ఈ ర్యాలీలో ఇతర నేతలతో కలిసి నేను కూడా పాల్గొంటానని ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు.కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడు జైలు నుంచి పని చేస్తున్నారు.. కాబట్టి ప్రజలు కూడా ఆయన మాట వింటారు.. ఢిల్లీ సీఎంకు మద్దతుగా నిలబడతారని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా జైలుకు వెళ్లిన నాయకులు మరింత బలంగా బయటకు వచ్చారు అని పేర్కొన్నారు. రాజకీయ నాయకులను భయ పెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు ప్రధాని మోడీ దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నా కూడా బీజేపీ పట్టించుకోవడం లేదు.. కాబట్టి మార్చి 31వ తేదీన అన్ని భారత మిత్ర పక్షాల కూటమి నేతలు ఏకతాటిపైకి వచ్చి నిలబడి ర్యాలీ చేయనున్నారు అంటూ సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

## 19 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

**ముంబై ఎయిర్‌పోర్టులో మహిళ అరెస్టు**



**ముంబై, మార్చ్ 25 (ప్రజామంటలు):** ముంబై ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. 1979 గ్రాముల కొకైన్ ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సియెర్రా లియోన్ కు చెందిన ఓ మహిళా ఎయిర్ పోర్టులో కొకైన్ తీసుకొస్తూ దొరికిపోయింది. ఈ కొకైన్ విలువ రూ. 19 కోట్ల 79 లక్షలు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. కెన్యాలోని నైరోబీ నుంచి సదరు మహిళ ముంబై వచ్చారు. ఆమె వద్ద డ్రగ్స్ ఉన్నాయని అధికారులకు ముందే సమాచారం అందింది. ఈ క్రమంలోనే విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. ఆ మహిళ వద్ద ఉన్న షూ, షాంపూ, మాయిశ్చరైజర్ బాటిల్స్ అడుగును వైట్ పౌడర్ ఉందని అధికారులు గుర్తించారు. ఎయిర్ పోర్టులో అధికారుల తనిఖీల్లో గుర్తించిన పౌడర్ ను పరీక్షించారు. అది కొకైన్ అని తేలింది. దీంతో నైరోబీ నుంచి వచ్చిన మహిళను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమె జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై విచారణ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

## ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

## వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్

**సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**హైదరాబాద్, మార్చి 25 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ జరిగింది.ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొ÷ల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొ÷ర్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన సన్మాన సభలో రాజకీయాల్లో ఎలా ఎంట్రీ ఇచ్చారో కూడా మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. తన తండ్రి శ్రీపాదరావు మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. తన తల్లి జయశ్రీ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినట్టు చెప్పారాయన. కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించాలంటే చాలా సహనం ఉండాలని.. మంథని ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం... తనకు గన్‌మెన్‌ను తొలగించినా.. భయపెట్టే ప్రయత్నం చేసినా.. వెనకడుగు వేయలేదన్నారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిగానే పనిచేశానని చెప్పారు. హౌస్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, నడిపెల్లి వేణుగోపాల్‌రావు, ఇనుగాల భీమారావులు మంత్రికి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సభలో మాజీ ఎంపీ సుగుణకుమారి, వైదిక సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేల కోసం ఎమ్మెల్యేల క్వార్టర్లలోని డిస్పెన్సరీలతోపాటు అన్ని ఆసుపత్రుల్లో చికిత్సకు అనుగుణంగా మెడిసన్ సరఫరా చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యేలు రాజేశంగౌడ్, ఆంజనేయులు, సత్యనారాయణ గౌడ్‌తోపాటు పలువురు ఆదివారం మంత్రిని ఆయన ఆఫీసులో కలిశారు. మెడిసిన్ సరఫరాలో కొరతను తీర్చాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు వెంటనే స్పందించారు. మెడిసిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.



## హోళీ పండగతో వసంతాగమనం

**రంగులు చల్లుకోవడలో ఆనందం**

**హైదరాబాద్, మార్చి 25 (ప్రజామంటలు):** వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

### ఆర్టీసీ డ్రైవర్ గుండెపోటుతోని మృతి



**ఎల్కతుర్తి మార్చి 25 ప్రజా మంటలు:** ఎల్కతుర్తి మండలంలోని ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గూడెల్లి బిక్షపతి 50 అనే వ్యక్తి గుండెపోటుతోని ఉదయము మరణించడం జరిగినది వృత్తిరీత్యా ఆర్టీసీ డ్రైవర్ హుజరాబాద్ డిపోల గత కొన్ని సంవత్సరములుగా పనిచేస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటూ డిపోలో ఇప్పటివరకు ఎలాంటి రిమార్కు లేకుండా వృత్తిరీత్యా ఏనాడైనా డ్యూటీకి లీవ్ పెట్టేవాడు కాదని కుటుంబీకులు తెలిపారు మృతునికి భార్య ఒక కుమారుడు ఉన్నారు మృతిని మరణంతో బంధువులు ఆర్టీసీ డ్రైవర్లు మృతిని కుటుంబాన్ని సంతాపం తెలిపారు.

ఎల్కతుర్తిలో మృతిని

## వయనాడ్ నుంచి బిజెపి చీఫ్ పోటీ

**రాహుల్‌పై పోటీకి దిగిన సురేంద్రన్**



**న్యూఢిల్లీ, మార్చి 25 ప్రజా మంటలు:** రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై .. ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ కే సురేంద్రన్ పోటీ పడనున్నారు. 2009 నుంచి వయనాడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తున్నది. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో సురేంద్రన్ పత్థనంమిట్ట స్థానం నుంచి పోటీ చేశారు. 2016 ఎన్నికల్లో మంజేశ్వరం అసెంబ్లీ స్థానం నుంచి సురేంద్రన్ 89 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో జరిగిన బైపోల్స్ లో పోటి చేసి ఓటమి చెందారు. 2020లో కేరళ బీజేపీ చీఫ్‌గా నియమితుడయ్యారు. శబరిమలలో మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఆందోళనలు చేపట్టారు. కేరళలోని తిరువనంతపురం తర్వాత వయనాడ్ స్థానం కీలకంగా మారింది. తిరువనంతపురంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎంపీ శశి థరూర్ మధ్య పోటీ జరగనున్నది.

## ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు





**జగిత్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... హెూలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగులమయం చేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని,హెూలీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, రవీంద్ర కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సి.ఐ లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో హెూళీ సంబరాలు



**జగిత్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ఉద్యోగులకు మరియు ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురాగ్యాలతో, రంగులమయం తో వెలసిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ నాయకులు రవిందర్, రాజేందర్, రాజేశం, భువనేశ్వర్, సుగుణాకర్, మధుకర్, రాజేశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పల్లకి సేవ, అన్నదానం



**కొడిమ్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రములోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని సాయిబాబా ఆలయంలో పూజలు, పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం 400 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఎల్లం శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి, నారకట్ల మహిపాల్, చిట్యాల పెల్లి కల్యాణ్, నరుకుల్ల సాయి, అగంతం మోహన్, బైరీ సురేందర్, ఆలయ పూజారి నాగరాజు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## జోరుగా మట్టి దందా?



**వేలేరు మార్చ్ 25 (ప్రజామంటలు):** వేలేరు మండలం కన్నారం గ్రామస్తుల సమాచారం ప్రకారం గ్రామంలో ఉన్న చెరువు నుంచి జెసిపి, ట్రాక్టర్లతో వేరే గ్రామాలలో ఉన్న ఒక ఇటుకలను తయారుచేసే బట్టికి మట్టిని తరలిస్తున్నారని సమాచారం తెలిసింది. పట్టపగలే మట్టి దందా నడుస్తున్న పట్టించుకోని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పరమ పుణ్యప్రదం అన్నదాన మహా దానం

### బ్రహ్మోత్సవాలలో వేలాది మందికి ఉచిత భోజనం



**ధర్మపురి మార్చ్ 25 (ప్రజామంటలు):** "గజ తురగ సహస్రం, గోకులం కోటి దానం, కనక రజత పత్రం, మేతిని సాగరంతం, ఉపాయ కుల విషుత్తం కోటి కన్యా ప్రదానం, నహీ నహీ బహు దానం అన్నదానం సమానం". ఒక వ్యక్తి వెయ్యి ఏనుగులను, గుర్రాలను కానుకగా ఇచ్చినా లేదా కోటి ఆవులను, ఎన్ని వెండి మరియు బంగారాన్ని కానుకగా ఇచ్చినా, సముద్రం వరకు మొత్తం భూమిని కానుకగా ఇచ్చినా, వంశం యొక్క మొత్తం సేవలను అందించి, కోటి స్త్రీల వివాహానికి సహాయం చేసినా, అన్నదానంతో సమానం కావు.

హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ గానీ మరొక ఆచారం లేదని భావన. అన్నదానం అనేది మహాదానం., అన్నం అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం. అన్న దానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు. ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు "అన్నాద్ భవన్తి భూతాని". ఆహారం సమస్త సృష్టిని పోషిస్తుందని అర్థం. ఒక వ్యక్తి ఆకలిని తీర్చడం కోటి గోవుల దాన ఫలితంతో సమానమైనది.దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న" అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు చెప్తారు. ఏది దానంగా ఇచ్చినా... ఎంత ఇచ్చినా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్నవారిని మనం సంతృప్తి పరచ లేక పోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చును. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఇతరుల కడుపు వెంటనే నింపొచ్చు. ఈ భావనతోనే ధర్మపురి క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో 13రోజులపాటు నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వాముల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం పక్షాన దాతల సహకారంతో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. దేవస్తానం ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో, జక్కు రవీందర్ నేతృత్వంలోని ఉత్సవ కమిటీ సభ్యుల, ఉద్యోగుల, స్థానిక రైస్ మిల్లర్ల, వర్తక వాణిజ్య వ్యాపార వేత్తలు, భక్తుల సహకారంతో, నిత్యం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

**స్వచ్ఛంద సంస్థల సేవలు:**



అలాగే అన్నపూర్ణ సేవా సమితి కన్వీనర్ పెద్దంభట్ల పెద్ద నరేందర్ మార్గదర్శకత్వంలో భక్తులకు చల్లని త్రాగునీరు, లస్సీ అందిస్తున్నారు. నిత్యాన్న దాన సత్రం అధ్యక్షులు మధ్వాచారి రాంకిషన్, కార్యదర్శి కొరిడే దత్తాత్రి నిర్వహణలో సభ్యులు పులిహెూర పంచి పడుతున్నారు. గోదావరి నది స్నానాలు దైవ దర్శనానికి వచ్చే భక్తులు, డెప్యూటేషన్ లపై విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు, భారీ బందోబస్తు ఏర్పాటు కోసం నియమితులయ్యే పోలీసులు రుచికరమైన అన్నం, సాంబారు, కూరలు, పచ్చడి, మజ్జిగ తో కమ్మని భోజనం చేసి ఆకలి తీర్చుకుని ఆనందంగా నిర్వాహకులను అభినందిస్తూ తిరిగి వెళుతున్నారు.

## కమల నిలయంలో హెూలీ వేడుకలు





**జగిత్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** హెూలీ పండుగ సందర్భంగా స్థానిక కమల నిలయంలో డా. బోగ శ్రావణి నివాసంలో ఘనంగా హెూలీ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా 500 సంవత్సరాల తరువాత అయోధ్యలో బాల రాముడు హెూళి ఆడుతున్న తరుణంలో ఇందుకు కారకులు భారత దేశ ప్రధాని నరెంద్ర మోడీ చిత్రపటానికి రంగులతో మహిళా మోర్చా ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది, జగిత్యాల పట్టణానికి చెందిన వాకర్స్ సభ్యులు వివిధ కుల సంఘాలు సభ్యులు, యువకులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు బోగ శ్రావణి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** రూరల్ మండలము చలిగల్ గ్రామం శ్రీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. నరసింహస్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని కోరుకున్నా నన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల గంగ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండెం శ్రీను, కార్యదర్శి సంబారి మనోహర్, బి ఆర్ ఎస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ మోహన్ రెడ్డి, సత్తన్న, బాలె చందు, కోరుట్ల గంగాధర్, గంగ శేఖర్, పడాల సురేష్, చిట్యాల గంగరాజం, సింగం రంజిత్, స్తంభం అంజయ్య, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి

### మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేత



**ధర్మసాగర్ మార్చ్ 25 (ప్రజామంటలు):** నారాయణగిరి గ్రామానికి చెందిన కంకటి రాధిక సోమవారం అనారోగ్యంతో మరణించగా వారికి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి అండగా నిలిచారు. ఆమె మృతి పట్ల తీవ్రదిగ్భ్రాంతి చెందారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రామన్న యువసేన సభ్యుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈమేరకు రామన్న యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, కడియం యువసేన అధ్యక్షుడు గంటే కృష్ణ, వక్కల శ్రీనివాస్, దేవర్పుల సుధాకర్, భాష బోయిన రాజు, బండి భిక్షపతి, కొత్తకొండ మొగిలి, దబ్బేట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నివాసంలో జగిత్యాల ధరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్ సభ్యులు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మరియు రాయికల్ పట్టణంలో హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీకి రంగులు పూసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మహాదేవపూర్ మండల కేంద్రం లోని తెనుగువాడలో చిన్నారులు ఒకరికొకరు రంగులు జల్లుకుంటూ హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్



**వేలేరు మార్చ్ 25 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్ ఈ రోజు 6వ వార్డుకు చెందిన జుంరు ఎల్లయ్య మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు గ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనువాస్ రెడ్డి, కాంగెస్ పార్టీగామశాఖ యూత్ ఉపాధ్యక్షులు అక్కలపశాంత్, మాజీ ఎంపీపీ దండ బుచ్చిరెడ్డి, కనిపర్తి సంపత్,యువనాయకులు యూత్ కాంగెస్ పదాన కార్యదర్శి జెట్టి అరవింద్, కృపాసాగర్, శ్రీకాంత్, అజయ్, బన్ని, రాకేష్, రమేష్, సలీంమాలిక్ తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

# పార్లమెంట్‌కు మాజీ సీఎం కిరణ్ కుమార్

**మాజీ బిజెపి అధ్యక్షుడు సోముకు దక్కని ఊరట - వరంగల్ స్థానంలో సీటు సంపాదించిన ఆరూరి**

న్యూఢిల్లీ, మార్చి 25 (ప్రజా మంటలు): లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఐదో జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం రాత్రి విడుదల చేసిన జాఇతాలో మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. రాజంపేట నుంచి ఆయన పోటీ చేస్తారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి పోటీ పడతారు. ఇక్కడి నుంచి సీటు ఆశించిన మాజీ పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు నిరాశే మిగిలింది. ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి 6 లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలోని రెండు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. రాజమహేంద్రవరం - పురంధేశ్వరి, అనకాపల్లి - సీఎం రమేశ్, అరకు - కొత్తపల్లి గీత, రాజంపేట - కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి (ఎస్సీ) - వరప్రసాద్, నరసాపురం - శ్రీనివాస్ వర్మకు కేటాయించారు. తెలంగాణలో 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేష్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ రావుకు టికెట్లు కేటాయించారు. ఎట్టకేలకు ఆరూరి రమేశ్ సీటు దక్కించుకున్నారు. కమ్మంలో జలగం ప్రసాదరావు టిక్కెట్ ఆశించారు. మరోవైపు నామా నాగేశ్వర రావు పార్టీలో చేరుతారని, ఆయనకు టిక్కెట్ కేటాయిస్తారని భావించారు.

# మహాకాళేశ్వర్ ఆలయంలో అగ్నిప్రమాదం

## తీవ్రంగా గాయపడ్డ ఐదుఉగరు పూజారులు

## భస్మహారతి ఇస్తుండగా దుర్ఘటన



భోపాల్, మార్చి 25 (ప్రజా మంటలు): మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ మహాకాళేశ్వరుడి ఆలయంలో అగ్నిప్రమాదం జరిగింది. హోలీ సందర్భంగా మహాకాళేశ్వరుడికి భస్మ హారతి ఇస్తుండగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో ఐదుగురు పూజారులతోపాటు మరో ఎనిమిది మంది భక్కులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడున్నవారు వెంటనే వారిని స్థానిక దవాఖానకు తరలించారు. సోమవారం ఉదయం భస్మ హారతి సమయంలో మహాకాల్‌కి గులాల్ సమర్పిస్తున్నప్పుడు ధూలెండి కారణంగా అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయని ఓ పూజారి చెప్పారు. గాయపడినవారు దవాఖానలో చికిత్స పొందుతు న్నారని అధికారులు చెప్పారు. కాగా, ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పందించారు. భస్మహారతి సమయంలో అనుకోకుండా ప్రమాదం జరిగిందని చెప్పారు. ఎప్పటికప్పుడు తాను అధికారుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నాని తెలిపారు. ప్రస్తుతం అంతా అదుపులోనే ఉందని వెల్లడించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని ట్వీట్ చేశారు. ఆలయంలో అగ్నిప్రమాద ఘటన విషయమై సీఎం మోహన్ యాదవ్‌తో మాట్లాడానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గాయపడినవారికి చికిత్స అందించడానికి స్థానిక అధికారులు సహాయం చేస్తున్నారని ఎక్స్ వేధికగా వెల్లడించారు.

# నారాయణపేటలో హోలీ వేడుకల్లో విషాదం

## నీటి ట్యాంక్ కూలి చిన్నారి మృతి



నారాయణపేట,మార్చి 25 (ప్రజా మంటలు): నారాయణపేటలో హోలీ వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గోపాల్‌పేట వీధిలో ఉన్న ఓ మంచినీటి ట్యాంకు వద్ద చిన్నారులు హోలీ ఆడుకుంటుండగా అకస్మాత్తుగా అది కూలిపోయింది. దీంతో ట్యాంకు సిమెంట్ ముక్కలు వారిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వచ్చి చిన్నారులను జిల్లా దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ లక్ష్మీ ప్రణీత (12) అనే చిన్నారి మృతి చెందింది. ప్రణీత అనే చిన్నారికి చెయ్యి వీరుగగా హరిప్రియకు కాలు విరిగింది. కాగా, స్థానికులు ప్రమాదానికి కారణమైన ట్యాంకును పూర్తిగా తొలగించారు. అయితే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉరి వేసుకుని నాంపల్లి కోర్టు జడ్జి ఆత్మహత్య



హైదరాబాద్,మార్చి 25 (ప్రజా మంటలు): ఇటీవల చిన్న, పెద్ద అనే తేడాలేకుండా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఏదో ఒక కారణంగా ప్రాణాలు తీసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు. ముఖ్యంగా ఈ మధ్య కుటుంబ కలహాల సమస్యలు తరచూ పెరిగిపోతున్నాయి. భార్య, భర్తల మధ్య అవగాహన లోపం నశించడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భార్య భర్తను హింసించడం, భర్త భార్యను హింసిస్తున్న కేసులు తరచూ కోర్టు తీర్పుల్లో వింటూనే ఉన్నాం. అయితే మారుతున్న కాలంతో పాటు సమస్యలు కూడా తలకిందులు అవుతున్నాయి. అప్పట్లో భర్తలు భార్యలను వేధిస్తున్న కేసులు, గృహహింస వంటివి ఉండగా.. ఇప్పుడు భార్యలే భర్తలను వేధిస్తున్న కేసులు పెరిగిపోతున్నాయి. భార్తలతో గొడవలు పడడం, కావాల్సిన దాని కోసం ఎదురు తిరగడం వంటి సమస్యలతో మానసిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కోర్టులో ఇలాంటి కేసులకు తీర్పు చెప్పాల్సిన న్యాయమూర్తులు కూడా ఇటువంటి ఘటనలకు బలైపోతున్నారంటే నమ్మశక్యం కావడం లేదు. కానీ ఈ ఘటన గురించి తెలిస్తే నమ్మాలనిపిస్తుంది. కోర్టులో ఎన్నో విడాకులు కేసులు, భార్య భర్తల గొడవలు, కొట్లాటలు, ఆస్తులు వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చిన ఓ న్యాయమూర్తి (జడ్జి) తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. తరచూ ఎన్నో క్లిష్టమైన కేసులకు తీర్పు ఇచ్చే జడ్జి కూడా ఈ పరిస్థితికి బలికావడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. భార్య, భర్తల మధ్య ఏర్పడిన గొడవలతో న్యాయమూర్తి తనకు తానే ఉరిశిక్ష వేసుకున్నాడు. ఆదివారం మరోసారి భార్యభర్తలు గొడవ పడడంతో మణికంఠ ఉరివేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్ పోచమ్మ బస్తీ శ్రీనిధి రెసిడెన్సీలో వెలుగుచూసింది. మణికంఠ అనే వ్యక్తి నాంపల్లి కోర్టులో ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌గా నిర్వహిస్తున్నారు. మణికంఠకు ఏడేళ్ల క్రితం మహబూబ్ నగర్‌కు చెందిన లలితతో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు కూడా ఉన్నాయి. అయితే ఇద్దరి మధ్య గత రెండేళ్లుగా మనస్పర్థాలు ఏర్పడ్డాయి. దీంతో మణికంఠ, లలిత ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు. భార్య లలిత వాళ్ల అమ్మ వాళ్ల ఇంట్లో ఉండగా.. మణికంఠ శ్రీనిధి రెసిడెన్సీలోని తన ఫ్లాట్‌లో ఉంటున్నారు. మణికంఠ తల్లి తాజాగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరింది. ఈ క్రమంలో మణికంఠ తండ్రి ఆసుపత్రిలోనే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. అయితే ఆదివారం మణికంఠ రెండేళ్లుగా దూరంగా ఉంటున్న భార్య లలితకు ఫోన్ చేశాడు. తన తల్లికి బాగోలేదని తాను రావాలని కోరాడు. ఈ క్రమంలో మరోసారి ఇద్దరు గొడవపడ్డారు. ఈ తరుణంలో తీవ్ర మనస్తాపానికి గురైన మణికంఠ భార్య చున్నీతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. మణికంఠ బయటకు రాకపోవడంతో ఇంట్లో వారు తపులు కొట్టారు. తెరవకపోవడంతో తలుపులు పగలగొట్టగా మణికంఠ చున్నీతో ఉరివేసుకుని ఫ్యాన్ కు వేలాడడం చూశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మణికంఠ తండ్రి ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

# భూటాన్ రాజకుటుంబీకులతో ప్రధాని డిన్నర్



భూటాన్,మార్చి 25 (ప్రజా మంటలు): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత రెండు రోజుల క్రితం భూటాన్ లో పర్యటించారు. అక్కడ దేశ ప్రధాని, రాజు ఆతిథ్యం స్వీకరించారు. అయితే తాజాగా భూటాన్ రాజకుటుంబీకులతో గడిపిన ప్రైవేట్ డిన్నర్ ఫోటోలు ఇప్పుడు వైరల్?గా మారాయి. ఈ ఫోటోలలో ప్రధాని మోదీకి భూటాన్ రాజు లింగానా ప్యాలెస్ లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అక్కడ రాజ ధర్మపత్నితోపాటు వారి పిల్లలు ఉన్నారు. ఆ పిల్లలతో మోదీ సరదాగా ఆడుతూ, మాట్లాడినట్లు ఈ చిత్రాల్లో కనిపిస్తోంది. భూటాన్ రాజు పిల్లలు కూడా ప్రధాని మోదీని తమ కుటుంబ సభ్యుల్లో ఒకరుగా భావించి చాలా సరదాగా గడుపుతూ కనిపించారు. దీనికంటే ముందు ఆక్కడి ప్రధాని మోదీకి స్వాగతం పలకడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం నరేంద్ర మోదీ మనసుకు హత్తుకున్నాయి. అందుకే ఈ దేశాన్ని విడిచి స్వదేశానికి పయనమయ్యే క్రమంలో తన ట్విట్టర్ వేదికగా కొన్ని కీలక విషయాలను పంచుకున్నారు. భూటాన్ పర్యటన తనకు చాలా ప్రత్యేకత అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ఇరుదేశాల ద్వైపాక్షికత మరింత మెరుగుపడిందని తెలిపారు. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయం కట్టిపడేసిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే ఈ పర్యటనలో ఒక అద్భుతం ఆవిష్కృతం అయింది. మోదీకి భూటాన్ రాజు అత్యున్నత పౌర పురస్కారం అందించారు. ఇలా భూటాన్ అవార్డును పొందడం మన దేశం తొలిసారి. అలాగే ఈ పురస్కారం అందుకున్న తొలి విదేశీ పౌరునిగా మోదీ చరిత్రపుటల్లో నిలిచారు.

# కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

న్యూఢిల్లీ,మార్చి 25 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆరో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులతో కూడిన జాబితాను ప్రకటించింది. రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులను వెల్లడించింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారం చేపట్టేందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వెళ్తోంది. గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులనే బరిలోకి దించుతోంది. మరోవైపు బీజేపీ కూడా హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రయత్నిస్తోంది. 400కు పైగా సీట్లు ఎన్డీఏకు ఇవ్వాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తొలి విడత ఏప్రిల్ 19న పోలింగ్ ప్రారంభం కాగా.. జూన్ 1న చివరి విడత పోలింగ్ జరగనుంది. ఇక జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# ఏ రైతును చూసినా.. ఆవేదన, కన్నీళ్లే

**కేసీఆర్ హయాంలో ఒక్కగుంట కూడా ఎండలేదు**

**రైతులను కనీసం పట్టించుకునే నాథుడే లేడు**

**ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోంది**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం**



వరంగల్,మార్చి 25 (ప్రజా మంటలు): కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర పనులు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు రైతుల కళ్లల్లో ఆవేదన.. కన్నీళ్లు చూశామని తెలిపారు. సత్తమ్మ అనే మహిళ నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని.. పైగా నాలుగు లక్షల రూపాయలు అప్పు అప్పు అయినట్లుగా ఆమె చెప్పిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో అయితే ఒక్క గుంట కూడా ఎండ లేదని గుర్తుచేశారు. ఇప్పుడు కనీసం పట్టించుకునే నాథుడే లేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు రైతు బంధు రాకపోవడం, కరెంట్ సరిగ్గా లేక మోటార్లు కాలిపోతుంటే కూడా పట్టించుకుని నాథుడే లేరన్నారు. ఇంకోవైపు వడగండ్ల వానతో తీవ్రమైన పంట నష్టం జరిగిందని తెలిపారు. దాదాపు 20 లక్షల ఎకరాలు పంట నష్టం జరిగినట్టు తెలుస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో అంచనా వేయడానికి, పరిశీలన చేయడానికి కూడా ముఖ్యమంత్రికి, మంత్రులు సమయమే లేదా? అని ప్రశ్నించారు. జిల్లా అధికారులనైనా పంపించి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. పైగా మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు బ్యాంకర్ల వేధింపులు కూడా ఎక్కువయ్యాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో రైతులకు బ్యాంకులు నోటీసులు పంపి లోన్ కడతారా? లేదా? అని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాణస్వీకారం చేయగానే రుణమాఫీ చేస్తామని.. అది కూడా డిసెంబర్ 9నే చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. ఒక్క హామీపై కూడా కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇక ఆరు గ్యారంటీలపై కూడా ప్రజలకు నమ్మకం లేదన్నారు. అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగుతారని నిలదీశారు. ముఖ్యమంత్రికి ఇతర పార్టీ నాయకులను చేర్చుకోవడానికి.. వాళ్ల ఇళ్లకు వెళ్లడానికి సమయం ఉందని కానీ.. రైతుల సమస్యలను పట్టించుకోవడానికి లేదా? అని ప్రశ్నించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తోందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కారం చేయకపోతే రాష్ట్రంలోని లక్షలాది రైతులతో కలిసి సచివాలయం ముట్టడి చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కెనడాను వణికిస్తోన్న భారీ మంచు తుఫాన్.!

**రోడ్లపై దట్టంగా పేరుకుపోతోన్న మంచు**

టొరొంటో,మార్చి 25 (ప్రజా మంటలు): మంచు తుఫాన్‌తో కెనడా విలవిల్లాడుతోంది. ముసురు పట్టినట్టుగా నాన్‌స్టాప్‌గా మంచు వర్షం కురుస్తోంది. కెనడా మొత్తం మంచుతో నిండిపోయింది. ఇళ్లు, భవనాలు, రోడ్లు%ా% ఇలా ఏది చూసినా%ా% ఎటుచూసినా కనుచూపు మేర మంచే కనిపిస్తోంది. భారీ మంచు తుఫాన్ కారణంగా రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోతోంది. రోడ్లపై మంచును ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా క్షణాల్లోనే మళ్లీ మంచు కమ్మేస్తోంది. కుండపోత వాన కురిసినట్టుగా దంచికొడుతోంది మంచువర్షం. భారీ మంచు వర్షంలోనూ యథాతథంగా కొనసాగుతున్నాయ్ కార్యకలాపాలు. మంచు గుప్పిట్లోనే ఆఫీసులకు వెళ్తున్నారు కెనడా ప్రజలు. మంచు గడ్డలపై రయ్‌మని దూసుకుపోతున్నాయ్ కార్లు. ఒక్క టొరొంటో నగరంలోనే 20 సెంటీమీటర్లకు పైగా మంచు వర్షం కురిసింది. ప్రస్తుతం కెనడాలోని పలు నగరాల్లో మైనస్ 8 డిగ్రీస్ టెంపరేచర్స్ నమోదవుతున్నాయ్. దాంతో, గడ్డకట్టే చలితో గజగజ వణికిపోతున్నారు కెనడా ప్రజలు. ఒకవైపు మంచు తుఫాన్‌ను కెనడాను అతలాకుతలం చేస్తుంటే మరోవైపు అక్కడి దృశ్యాలు మైమరిపిస్తు న్నాయ్. శ్వేతవర్ణంతో అద్భుత లోకాన్ని తలపిస్తోంది. నేల మొత్తం తెల్లని పాన్పులా మారిపోతే%ా% ఇళ్లన్నీ మంచుపర్వతాలను తలపిస్తున్నాయ్. కెనడాలో ఎటుచూసినా తెల్లతెల్లగా మెరిసిపోతూ ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.

# కేజ్రీవాల్‌కు రూ. 133 కోట్ల ఇచ్చాం

## ఖలిస్తాన్ గ్రూప్ నేత సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి 25 (ప్రజా మంటలు): ఎవరికైనా సమస్యలు అన్నీ ఒక్కసారి చుట్టేస్తాయి. దాన్ని నుంచి బయటపడడం చాలా కష్టం. దాన్ని అధిగమించేలోపు కాలం గడిచిపోతుంది. దాన్ని అధిగమిస్తే.. ఎలాంటి సమస్యలనైనా హ్యాండిల్ చేయవచ్చు. ప్రస్తుతం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆయనపై సంచలన వ్యాఖ్యలు చేశారు ఖలిస్తాన్ గ్రూప్ నేత గురుపత్వంత్ పన్నూ. ఖలిస్థాన్‌కి చెందిన గ్రూప్‌ల నుంచి దాదాపు రూ. 133.54 కోట్ల రూపాయలను పార్టీ కోసం కేజ్రీవాల్ తీసుకున్నారని ఆరోపించారు. అదీ 2014 నుంచి 2022 మధ్యకాలంలో ఈ తతంగం జరిగిందన్నారు. దీనికి బదులుగా ఢిల్లీ బ్లాస్ట్ కేసులో దోషిగా ఉన్న భుల్లర్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని పన్నూ చెప్పుకొచ్చారు. ఇంతకీ భుల్లర్ ఎవరు? 1993లో ఢిల్లీలో భుల్లర్ చేసిన బాంబు దాడిలో 9 మంది చనిపోగా, 31 మంది గాయపడ్డారు. మరోవైపు ఈడీ కస్టడీలో ఉన్న సీఎం కేజ్రీవాల్ గురించి ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మద్యం పాలసీ రూపొందించే క్రమంలో ఆయన ఉపయోగించిన ఫోన్ గురించి ఈడీ అధికారులు గుచ్చి గుచ్చి ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అయితే ఆ ఫోన్ ఎక్కడుందో తనకు తెలీదంటూ రిప్లై ఇచ్చినట్టు సమాచారం. ఫోన్ గురించి దాదాపు నాలుగు గంటలపాటు ఈడీ ప్రశ్నించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ కుంభకోణంలో దాదాపు 170 ఫోన్లు మిస్ అయ్యాయని, కేజ్రీవాల్ వినియోగిస్తున్న చరవాణి 171వ ఫోన్ అని ఈడీ వర్గాలు చెబుతున్నమాట. ఈ కేసుకు సంబంధించి 17 ఫోన్లలో డేటాను ట్రేస్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి లిక్కర్ కేసు గురించి రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. మరోవైపు కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని నరేంద్రమోదీ భయపడుతున్నారని శివసేన ఉద్ధవ్ వర్గానికి ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. జైలు నుంచే విధులు నిర్వహించడంతో బీజేపీకి ఆయన మరింత ప్రమాదకరంగా మారారని చెప్పారు. ప్రజలకు ఆయన చెప్పేది వినటమేకాదు, మద్దతుగా వస్తారని మనసులోని మాట బయటపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ జైలుకు వెళ్లిన నాయకులు తిరిగి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు సంజయ్‌రౌత్.

# జైలు నుంచి ఆదేశాలు ఎలా ఇచ్చారు?

## కస్టడీలోని కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ ఇవ్వలేదు

## ఈడీ అధికారులు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 25 (ప్రజా మంటలు): జైలు నుంచే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదేశాలు జారీ చేశారన్న వ్యవహారంపై వివాదం రేగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇచ్చిన ఆదేశాలంటూ మంత్రి అతీశీ ఆదివారం మీడియా మీట్ నిర్వహించి ఓ పేపర్ ను చూపించారు. ఈ విషయంపై ఈడీ స్పందించింది. కస్టడీలో ఉండగా కేజ్రీవాల్ కు ఎలాంటి పేపర్స్ తాము ఇవ్వలేదని ఈడీ అధికారులు వెల్లడించారు. అలాంటప్పుడు ఆయన ఆదేశాలు ఎలా ఇచ్చారని ఈడీ అంటోంది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించింది. ఈ విషయంపై దర్యాప్తు చేపడుతోంది. ఢిల్లీ మంత్రి అతిశీని ఈడీ అధికారులు ప్రశ్నిస్తారని తెలుస్తోంది. జైల్లో కేజ్రీవాల్ సీసీ దృశ్యాలను పరిశీలిస్తారని అంటున్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్ట్ ను నిరసిస్తూ ఆప్ భారీ ఆందోళనకు సిద్ధమవుతోంది. లక్షా 50 వేల మందితో సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్చి 31న ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే మార్చి 27, 28 తేదీల్లో ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో భవిష్యత్తు కార్యాచరణను ఆప్ నేతలు ప్రకటించనున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ పై శివసేన ఉద్ధవ్ వర్గం స్పందించింది. ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ సీఎంను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఆప్ నిర్వహించే సభలో పాల్గొంటామని తెలిపారు.

# ఉగ్రసంస్థ ఐసిస్‌తో ఐఐటీ గువహటి విద్యార్థులకు లింకులు


## ఒకరి అరెస్ట్, పరారీలో మరొకరు

గువహటి,మార్చి 25 (ప్రజా మంటలు): ఐఐటీ గౌహతిలో నాలుగో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి సోషల్ మీడియాలో అంతర్జాతీయ ఉగ్ర సంస్థ ఐసిస్ సంబంధాలున్నాయన్న ఆరోపణలపై అరెస్ట్ అయినట్లు పోలీసులు ఆదివారం (మార్చి 24) మీడియాకు తెలిపారు. బీటెక్ బయోసైన్స్ నాలుగో ఏడాది చదువుతున్న తౌసీఫ్ అలీ ఫరూఖీ అనే విద్యార్థిపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం ఉపా కింద కేసు నమోదు చేశారు. ఫరూఖీ ఢిల్లీకి చెందిన వాడని పోలీసులు తెలిపారు. విచారణ జరిపిన అనంతరం ఐసిస్‌తో సంబంధాలున్నట్లు పక్కా ఆధారాలు లభ్యమవడంతో శనివారం సాయంత్రం అస్సాంలోని కమ్రూప్ జిల్లాలో అరెస్ట్ చేసినట్లు అస్సాం పోలీస్ టాస్క్‌ఫోర్స్ ఐజీ పార్థసారథి మహంతా మీడియాకు తెలిపారు. 'ఐఎస్‌ఐఎస్‌తో అతడికి ఉన్న సంబంధాలకు సంబంధించి విశ్వసనీయమైన ఆధారాలు లభించాయి. విద్యార్థి ఫరూఖీని ఆదివారం అరెస్టు చేశాం. కోర్టులో హాజరుపరిచాం. కోర్టు అతడికి 10 రోజులపాటు పోలీసు కస్టడీ విధించింది. ఐఐటి-గౌహతి క్యాంపస్‌లోని అతని హాస్టల్ గదిలో కూడా మేము సోదాలు చేసాం. అతని హాస్టల్ గదిలో ఐసిస్ జెండాను పోలిన నల్ల జెండా, మరికొన్ని ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు' అస్సాం పోలీసుల స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) ఇన్‌స్పెక్టర్ జనరల్ పార్థసారథి మహంత తెలిపారు. నిందితుడు ఫరూఖీ సోషల్ మీడియాలో ఐసిస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రతిజ్ఞ చేయడం, ఉగ్రవాద బృందంలో చేరాలని తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఈమెయిల్ పంపడం వంటి వివరాలు అతడి ఈ మెయిల్‌లో లభ్యమయ్యాయి. దీంతో ఐఐటికి 20 కిలోమీటర్ల దూరంలోని హాజో సమీపంలో కొంతమంది స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మూడు రోజుల క్రితం బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఐసిస్ భారత్ చీఫ్ హారిస్ ఫరూఖీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫరూఖీ, అతని సహచరుడు అనురాగ్ సింగ్ అలియాస్ రెహాన్‌లను పశ్చిమ అస్సాంలోని ధుబ్రీ జిల్లాలో అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఐజీ. ఇది జరిగిన నాలుగు రోజుల తర్వాత యువకులను అదుపులోకి తీసుకున్నారు. హరీష్ అజ్మల్ ఫరూఖీ, రెహాన్‌లు భారత్ అంతటా ఐఈడీ పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. ఐఐటి-గువాహటికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఎస్‌ఐఎస్‌తో సంబంధాలు కలిగి ఉన్నారని, గ్రూప్‌లో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వారిలో ఒకరు ప్రస్తుతానికి గుర్తించబడలేదు. పోలీస్ కస్టడీలో ఉన్న విద్యార్థి ఫరూఖీని విచారించిన తర్వాత పూర్తి వివరాలు బయటికి వస్తాయి. తప్పించుకున్న మరో విద్యార్థిని కూడా త్వరలోనే పట్టుకుంటాం. ఉగ్రవాదం వైపు ప్రేరేపితులైన ఈ విద్యార్థుల గురించి కేంద్ర సంస్థలకు సమాచారం అందించామని సీఎం హిమంత బిస్వా శర్మ చెప్పారు.



స్పోర్ట్స్





# ఐపీఎల్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్ విడుదల..



TATA IPL 2024 SCHEDULE

| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v RCB | 22ND MAR | FRI | 7:30 | CHENNAI |
| PBKS v DC | 23RD MAR | SAT | 3:30 | MOHALI |
| KKR v SRH | 23RD MAR | SAT | 7:30 | KOLKATA |
| RR v LSG | 24TH MAR | SUN | 3:30 | JAIPUR |
| GT v MI | 24TH MAR | SUN | 7:30 | AHMEDABAD |
| RCB v PBKS | 25TH MAR | MON | 7:30 | BENGALURU |
| CSK v GT | 26TH MAR | TUE | 7:30 | CHENNAI |
| SRH v MI | 27TH MAR | WED | 7:30 | HYDERABAD |
| RR v DC | 28TH MAR | THU | 7:30 | JAIPUR |
| RCB v KKR | 29TH MAR | FRI | 7:30 | BENGALURU |
| LSG v PBKS | 30TH MAR | SAT | 7:30 | LUCKNOW |
| GT v SRH | 31ST MAR | SUN | 3:30 | AHMEDABAD |
| DC v CSK | 31ST MAR | SUN | 7:30 | VIZAG |
| MI v RR | 1ST APR | MON | 7:30 | MUMBAI |
| RCB v LSG | 2ND APR | TUE | 7:30 | BENGALURU |
| DC v KKR | 3RD APR | WED | 7:30 | VIZAG |
| GT v PBKS | 4TH APR | THU | 7:30 | AHMEDABAD |
| SRH v CSK | 5TH APR | FRI | 7:30 | HYDERABAD |
| RR v RCB | 6TH APR | SAT | 7:30 | JAIPUR |
| MI v DC | 7TH APR | SUN | 3:30 | MUMBAI |
| LSG v GT | 7TH APR | SUN | 7:30 | LUCKNOW |



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ఈ నెల 21న ప్రారంభమైన విషయం తెలిసిందే.. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు జరిగాయి. లోక్‌సభ ఎన్నికల కారణంగా తొలి 21 మ్యాచ్‌ల షెడ్యూల్ మాత్రమే విడుదలైంది. ఈ నేపథ్యంలో మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో.. బీసీసీఐ ఐపీఎల్ 2024 మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఏప్రిల్ 8 నుంచి మే 19 వరకు లీగ్ మ్యాచ్ లు జరుగనున్నాయి. మే 21న క్వాలిఫైయర్ 1, మే 22న ఎలిమినేటర్, మే 24న క్వాలిఫైయర్ 2, మే 26న ఫైనల్ మ్యాచ్ జరుగనున్నాయి. ఐపీఎల్ 2024 ఫైనల్ మ్యాచ్ మే 26న చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరుగనుంది. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగనుండగా.. రెండో క్వాలిఫయర్ చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరగనుంది. లీగ్ దశలో మూడు, నాల్గవ స్థానాల్లో ఉన్న జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉంటుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు మధ్య క్వాలిఫయర్-2 మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత క్వాలిఫయర్-1, 2 విజేతల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు.

# రోహిత్ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం



ఐపీఎల్ 2024లో అత్యంత విమర్శలు ఎదుర్కొంటున్న జట్టుగా ముంబై ఇండియన్స్ టీమ్ నిలిచింది. ఎందుకంటే.. జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన రోహిత్ శర్మనున కాదని హార్థిక్ పాండ్యాను టీమ్ కెప్టెన్ గా ఎంపిక చేయడంతో రోహిత్ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో జట్టు యాజమాన్యంతో పాటు హార్థిక్ పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున రోహిత్ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సందర్భంగా నిన్న ( ఆదివారం ) గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ టీమ్ రెండు గ్రూపులుగా విడిపోయినట్లు కనిపించింది. అయితే, హార్థిక్ పాండ్యా టాస్ వేసేందుకు గ్రౌండ్ లోకి వచ్చిన సమయంలో స్టేడియంలోని రోహిత్ ఫ్యాన్స్ రోహిత్ రోహిత్ అంటూ అరిచారు. దీనిపై ఇంగ్లండ్ మాజీ సారథి కేవిన్ పీటర్సన్ మాట్లాడుతూ.. ఒక టీమిండియాకు చెందిన వ్యక్తిపై ఇంతలా అభిమానులు కోపం చూపించడం ఇప్పటి వరకు చూడలేదు అని పేర్కొన్నారు. అయితే, గుజరాత్ తో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు రెండు గ్రూపులుగా విడిపోయినట్లు కనిపించింది. రోహిత్ శర్మ, జస్ప్రీత్ బూమ్రా ఒక గ్రూప్ గాను.. ఇషాన్ కిషన్- హార్థిక్ పాండ్యా మరో గ్రూప్ గానూ ఉండటం చూడోచ్చు. ఇక, రోహిత్ శర్మ ఎప్పుడూ స్లీప్ లేదా బ్యాటర్ కు దగ్గర ఫీల్డింగ్ చేస్తుంటాడు.. అలాంటి రోహిత్ ను హార్థిక్ పాండ్యా బౌండరీ లైన్ దగ్గరకు పంపించాడు. రోహిత్ ను కావాలనే హార్దిక్ అవమానపర్చాడంటూ రోహిత్ శర్మ ఫ్యాన్స్ నెట్టింట ట్రోల్ చేస్తున్నారు. తమ కెప్టెన్ ఎప్పటికీ రోహిత్ శర్మనే అంటూ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో కొందరు అభిమానులు ప్లకార్డులను ప్రదర్శించారు.

# స్టేడియంలో పొట్టు పొట్టు కొట్టుకున్న ఫ్యాన్స్

అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య అభిమానులు పొట్టు పొట్టు కొట్టుకున్నారు. ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు కెప్టెన్సీ బాధ్యతలను ముంబై ఇండియన్స్ యాజమాన్యం అప్పగించింది. ఈ నిర్ణయాన్ని రోహిత్ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. హార్దిక్‌ను లక్ష్యంగా చేసుకుని దారుణంగా విమర్శలు గుప్పిస్తున్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ముంబై యాజమాన్యం తెలిపిన హిట్ మ్యాన్ ఫ్యాన్స్ అసంతృప్తి చల్లారలేదు.. తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ హార్దిక్ పాండ్యాను సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారు. కాగా, టాస్ కోసం హార్దిక్ పాండ్యా వచ్చినప్పుడు 'రోహిత్ రోహిత్' అంటూ స్టేడియంలో అభిమానులు నినాదాలు చేశారు. రోహిత్ పేరుతో స్టేడియం మొత్తం మార్మోగింది. దీనిపై ఇంగ్లండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఓ భారత క్రికెటర్‌కు ఇలాంటి వ్యతిరేకత గతంలో ఎప్పుడు చూడలేదని పీటర్సన్ తెలిపారు. అయితే, గుజరాత్-ముంబై మ్యాచ్ మధ్యలో రోహిత్, హార్దిక్ పాండ్యా అభిమానులు ఘోరంగా కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతుంది. ఆటగాళ్లపై అభిమానం ఉండాలి కానీ, ఇతరులను గాయపరిచేలా ఉండొద్దని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. అయితే, ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ గెలిచింది. ఇక, మ్యాచ్? ముగిసిన తర్వాత రోహిత్? శర్మ, హార్దిక్? పాండ్యాల మధ్య హీటెడ్? ఆర్గ్యుమెంట్? జరిగినట్లు తెలుస్తుంది. రోహిత్? ఎవరి తోనో మాట్లాడుతుండగా.. వెనక నుంచి హార్దిక్ అతడిని హగ్? చేసుకున్నాడు. కానీ, రోహిత్ అసహనంతో హార్దిక్ పై కోపగించుకున్న వీడియో నెట్టింట వైరల్ అయింది. మ్యాచ్ ఓటమిపై రోహిత్ హార్దిక్ పాండ్యాతో సీరియస్ గా మాట్లాడుతున్నట్లు ఈ వీడియోలో చూడొచ్చు.







# ఎస్ఆర్‌హెచ్ పూర్తి షెడ్యూల్ విడుదల

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో భాగంగా మిగిలిన 53 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల కారణంగా తొలుత కేవలం 21 మ్యాచ్‌లు అంటే ఏప్రిల్ 7వరకు షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత సోమవారం పూర్తి షెడ్యూల్ విడుదల చేసింది. ఇందులో సన్ రైజర్స్ హైదరాబాద్ తన మొదటి మ్యాచ్‌ను ఏప్రిల్ 8న ఆడనుంది. పంజాబ్ కింగ్స్‌తో మొహాలీలో ఢీకొట్టనుంది. అయితే, సెకండ్ లెగ్‌లో హైదరాబాద్ జట్టు సొంత మైదానంలో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది.





సినిమా

## నటనలో దూసుకుపోతున్న శ్రీలీల

తెలుగునాట వరుస చిత్రాలతో దూసుకుపోతోంది కథానాయిక శ్రీలీల. తాజాగా చైన్నైలో ఓ కళాశాల వార్షికోత్సవానికి హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీల గెస్ట్‌గా హాజరై ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. టాలీవుడ్‌లో అగ్రభాగాన దూసుకుపోతున్న కథా నాయిక శ్రీలీల. పూజా హెగ్డే,రష్మిక మందన్నా వంటి వారిని వెనక్కి నెట్టి తెలుగు నాట వరుస చిత్రాలతో దూ సుకుపోతూ హయ్యెస్ట్ పేయిడ్ కథా నాయికగా పేరు సంపాదించింది. సం క్రాతికి విడుదలైన గుంటూరు కారం సినిమాలో చివరి సారి గా కనిపించిన శ్రీలీల ప్రస్తుతం ఒక్క పవన్ కల్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మాత్రమే నటిస్తోంది.

# నటనలో దిట్ట ప్రియమణి

## ఫ్యామిలీ మాన్ సీరిస్‌లో అద్భుత నటన



ఏ భాషలో నటించినా తన నేటివిటీ ఉన్నట్లుగా నటించే నటీమణుల్లో ప్రియమణి ఒకరు. ఎందరో పరభాషా నటీమణులు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వచ్చారు, కానీ అందులో తెలుగు కొందరు మాత్రమే నేర్చుకున్నారు. కానీ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ ఇన్ని భాషలు అతి సునాయాసంగా మాట్లాడుతూ, అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్న నటి మాత్రం ఎవరైనా ఉంటే అది కేవలం ప్రియమణి మాత్రమే. టు తెలుగు సినిమాలే కాకుండా, అటు తమిళం, మలయాళం, హిందీ సినిమాలు కూడా అప్పుడప్పుడూ చేస్తూ తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి ప్రియమణి. ఈమధ్యనే ఓటిటి లో కూడా తన ప్రతాపం చూపిస్తూ, అక్కడ కూడా పెద్ద విజయం సాధించారు అనే చెప్పాలి. మనోజ్ బాజ్ పేయి తో 'ఫ్యామిలీ మాన్' సిరీస్ లో తనదైన నటన చూపించి అందరినీ అబ్బుర పరచిన నటి ప్రియమణి. అందుకే అదే సిరీస్ రెండో సీజన్ లో కూడా ప్రియమణి కి మంచి ప్రాధాన్యమైన పాత్ర ఇచ్చారు దర్శకుడు రాజ్ డీకే లు. తెలుగులో ఆహా ఓటిటి ఛానెల్ 'భామా కలాపం' అనే సినిమాని ప్రియమణి ప్రధాన పాత్రలో తీశారు. అది విజయవంతం అయింది. దానికి సీక్వెల్ గా 'భామా కలాపం 2' అనే ఇంకో సినిమా కూడా ఈమధ్యనే విడుదల చేశారు. ఇది కూడా విజయవంతం అయింది. ఈ రెండు సినిమాలు కేవలం ప్రియమణి తన ప్రతిభతో విజయవంతం అయేట్టు చేయగలిగారు.గత నెలలో విడుదలైన 'ఆర్టికల్ 370' అనే సినిమాలో కూడా నటించి మెప్పించింది. అందులో ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీగా ప్రియమణి నటించింది. ఈ సినిమా థియేటర్స్ లో కూడా విడుదలైంది, మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇది రాజకీయ నేపథ్యంలో తీసిన సినిమా. ఇప్పుడు 'మైదాన్' అనే హిందీ సినిమాలో కూడా చేస్తున్న ప్రియమణి, ఒక తమిళ సినిమా, కన్నడ సినిమా కూడా చేస్తోంది. ప్రముఖ నటి విద్యా బాలన్ కి ప్రియమణి కజిన్ అవుతుంది. అలాగే ప్రియమణి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలు చాలా చక్కగా మాట్లాడే నటి ప్రియమణి. ఇన్ని భాషలు మాట్లాడే నటులు చాలా అరుదుగా వుంటారు. అలాగే జాతీయ ఉత్తమ నటితో పాటు, తన నటనకి ఎన్నో అవార్డులు గెలుచుకున్న నటి ప్రియమణి.

# ఫ్యామిలీ స్టార్ నుంచి మరో పాట విడుదల



విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న సినిమా 'ఫ్యామిలీ స్టార్'. దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు. పరశురామ్ దర్శకుడు, కాగా గోపి సుందర్ ఈ సినిమాకి సంగీతం సమకూర్చారు. విజయ్, పరశురామ్, గోపి సుందర్ ఇంతకు ముందు 'గీత గోవిందం' సినిమాకి పని చేశారు, ఇప్పుడు మళ్ళీ ఆ ముగ్గురూ ఈ 'ఫ్యామిలీ స్టార్' కి చేతులు కలిపారు. ఇంతకు ముందు సినిమా సంగీతపరంగా పెద్ద విజయం సాధించటమే కాకుండా, సినిమా కూడా విజయ్ కెరీర్ లో బెస్ట్ సినిమాగా సాధించింది, ఇప్పుడు ఈ 'ఫ్యామిలీ స్టార్' కూడా అంతకన్నా పెద్ద విజయం సాధిస్తుందని అనుకుంటున్నారు. ఈరోజు 'మధురం కదా' అనే ఒక లిరికల్ పాటని విడుదల చేశారు. శ్రీమణి రచించిన ఈ పాటని శ్రేయ ఘోషల్ పాడారు. ఈ సినిమా ఏప్రిల్ 5న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలెట్టారు, అందులో భాగంగానే ఇంతకుముందు రెండు పాటలను విడుదల చేశారు, ఇది ఇప్పుడు మూడవ పాట. విజయ్ దేవరకొండ ఈ 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో మళ్ళీ ప్రాభవంలోకి వస్తారని అతని అభిమానులు ఎదురు చూస్తున్నారు.



# 17 ఏళ్ల క్రితమే పెర్రీకి లైన్ వేసిన కోహ్లీ

విరాట్ కోహ్లీ.. వన్డే క్రికెట్‌లో ఆల్ టైమ్ గ్రేట్ ప్లేయర్. వన్డేల్లో 50 సెంచరీలు చేసిన క్రికెటర్ కోహ్లీ మాత్రమే. అభిమానులు అతడిని ముద్దుగా రన్ మెషీన్ పిలుచుకుంటారు. మైదానంలో కోహ్లీ ఎంత దూకుడుగా ఉంటాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత్ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా సేవలు అందించిన కోహ్లీ.. ప్రస్తుతం జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. అలానే ఐపీఎల్‌లో రాయల్ ఛాలంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే విరాట్ కోహ్లీ గురించి ఆస్ట్రేలియా లేడీ క్రికెటర్ అలిస్సా హీలీ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. దాదాపు 17 ఏళ్ల క్రితం%ా% తాను, ఎల్లిస్ పెర్రీ కలిసి క్రికెట్ గ్రౌండ్‌లో ఉండగా.. విరాట్ కోహ్లీ వారి వద్దకు వెళ్లాడట. వెళ్లి.. తనని తాను పరిచయం చేసుకుండా. హాయ్.. హలో అని అన్నాడట. ఆపై తదుపరి భారత క్రికెట్‌లో తాను పెద్ద ప్లేయర్ అని చెప్పాడట. ఆ మాట వినగానే.. అలిస్సా హీలీ, ఎల్లిస్ పెర్రీ కాసేపు నవ్వుకున్నారట. ఆ మాట చెప్పిన పర్సన్ మరెవరో కాదు.. %+.ా.ూ.ు% విరాట్ కోహ్లీ. అయితే ఈ విషయం కోహ్లీకి గుర్తుండకపోవచ్చని..అలిస్సా హీలీ పేర్కొన్నారు. దీంతో నెటిజన్స్ స్టన్ అవుతున్నారు. కోహ్లీ అండర్ -19 క్రికెట్ వరల్డ్ కప్ ఆడిన సమయంలో ఇది జరిగి ఉండొచ్చని డీకోడ్ చేస్తున్నారు. అప్పుడే పెర్రీకి లైన్ వేసేందుకు ట్రై చేశావా అన్న మరొకరు కామెంట్ పెట్టారు. 'కోహ్లీ తప్పు చెప్పాడు.. భారత క్రికెట్ కాదు.. ప్రపంచ క్రికెట్‌లోనే అతను పెద్ద ప్లేయర్' అని మరొకరు కామెంట్ పెట్టారు.ఒకసారి భారత్-ఇంగ్లండ్ మ్యాచ్ జరుగుతుండగా ధోనీ, గ్రౌండ్‌లోనే కోహ్లీని చీకూ అంటూ పిలిచాడు. ఆ తర్వాత నుంచి చీకూ అనే పేరు బాగా పాపులర్ అయింది. అప్పటివరకు క్రికెట్ ప్రపంచంలో 'యాంగ్రీ యంగ్ మ్యాన్'గా ముద్ర పడిన కోహ్లీకి అప్పటినుంచి చీకూ అనే ముద్దుపేరు ఫిక్సయిపోయింది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com